ఈనాటి
# తెలుగోడు
PRGI-NO-APTEL/25/A2739
EENAATI TELUGODU... Telugu Daily
https://www.eenaatitelugodu.com

**సంజన లైఫ్‌కేర్ ఫార్మసీ +**



మా వద్ద అన్ని రకాల ప్రముఖ కంపెనీల మందులు లభించును..
ఎమ్మార్పీ ధరలకంటే ప్రతి మెడిసిన్‌పై 10శాతం నుండి 30శాతం వరకు ధర తగ్గించి అమ్మబడును..
అత్యవసర పరిస్థితిలో డోర్ డెలివరీ కూడా ఇవ్వబడును...

బస్టాండ్ సర్కిల్, మెయిన్‌రోడ్, నల్లమాడ.. శ్రీ సత్యసాయి జిల్లా..
సెల్ - 8886920715

సంపుటి-1 | సంచిక - 73 | శుక్రవారం 12 డిసెంబర్ 2025 | పేజీలు - 8 | వెల - రూ.. 5

Published From - Vijayawada, Anantapur, Sri Satyasai, Kurnool, Nandyala, Kadapa, Annamayya, Srikakulam, Nellore, chittoor, Tirupati

## ఇంద్ర కీలాద్రి
# కిటకిట
### దీక్ష విరమణకు భారీగా చేరుకున్న భవానీ భక్తులు



**విజయవాడ, డిసెంబర్ 11 :**
విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం భవానీ భక్తులతో కిటకిటలాడింది. భవాని దీక్ష విరమణలు గురువారం నుంచి 5 రోజులపాటు కొనసాగనున్నాయి. దీంతో వారంతా భారీగా తరలివస్తున్నారు. ఇంద్రకీలాద్రిలో 11వ తేదీ నుంచి 15 వ తేదీ వరకు భవానీ దీక్షా విరమణలు ఉండటంతో దేవస్థానం పాలక మండలి ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. అగ్ని ప్రతిష్టాపనతో ఇరుముడులు గురువారం వైభవంగా ప్రారంభమయ్యాయి. హోమ గుండాలను దుర్గగుడి ఈవో, చైర్మన్, ఆలయ స్థానాచారి వెలిగించారు. జై దుర్గా.. జై జై దుర్గా నామస్మరణతో మార్మోగుతోంది ఇంద్రకీలాద్రి. ఈ సందర్భంగా ఆలయ ఈవో శీనా నాయక్, చైర్మన్ బొర్రాగాంధీ మీడియాతో మాట్లాడారు. భవానిల దీక్ష విరమణ సందర్భంగా.. ఇరుముడిని సమర్పించడానికి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. ప్రతి ఏడాది భవానీల సంఖ్య పెరుగుతోందని వివరించారు. ఇరుముడలను సమర్పించడానికి (మిగతా 2లో)



# మీరు చేయాల్సినవీ నేనే చెయ్యాలా.!

- మంత్రులతో సిఎం చంద్రబాబు వ్యాఖ్య
- కేబినేట్‌కు మంత్రుల ఆసల్యంపై ఆగ్రహం
- భూ కేటాయింపులు, రెవెన్యూ సమస్యలపై జిల్లాల్లో చర్చించాలి..

**అమరావతి, డిసెంబర్ 11 :**
ఏపీ కేబినెట్ సమావేలో పలు కీలక ప్రాజెక్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. అనంతరం పలు అంశాలపై మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు మాట్లాడుతూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు. జిల్లాలో భూ కేటాయింపులు, రెవెన్యూ సమస్యలపై జిల్లాలో సమీక్షించాలని ఇంచార్జి మంత్రులను సీఎం ఆదేశించారు. మంత్రులు పరిష్కరించాల్సిన పనులను తమ దృష్టికి తీసుకొస్తే ఎలా అని సీఎం ప్రశ్నించారు. ఇక చేనేతలకు ఉచిత విద్యుత్ అంశాన్ని ఆర్థిక శాఖ పెండింగ్‌లో ఉంచడంపై పలువురు మంత్రులు అభ్యంతరం వ్యక్తం చేశారు. సూర్యఘర్‌తో అనుసంధానం చేశారని మంత్రులు చెప్పారు. అయితే సూర్యఘర్‌తో సంబంధం లేకుండా చూడాలని... దీనిని వెంటనే అమలు చేయాలని ఆదేశించారు. అంతేకాకుండా జగనన్న కాలనీలో గృహాలు నిర్మించని లబ్దిదారుల పట్టాలు రద్దు చేయాలని పలువురు మంత్రులు కోరారు. చాలా ప్రాంతాల్లో ఇల్లు నిర్మించకుండా వృధాగా ఉన్నాయని సీఎం దృష్టికి తీసుకెళ్లారు. అయితే ఇప్పటికే లబ్దిదారుల పేరిట స్థలాలు రిజిస్టర్ అయి ఉన్నాయని మరికొంతమంది మంత్రులు చెప్పారు. పట్టాలు రద్దు చేయడం సాధ్యం కాదని సీఎం దృష్టికి మంత్రి అచ్చెన్నాయుడు తీసుకెళ్లగా.. ఇది నిజమేనని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కూడా తెలిపారు. దీనిపై మంత్రులు కూర్చొని ఆలోచించాలని ముఖ్యమంత్రి సూచించారు. లబ్దిదారులకు నోటీసులు ఇచ్చి ఇల్లు నిర్మిస్తారా? లేదా? అనేది తెలుసు కోవాలన్నారు. ఒకవేళ ఇల్లు కట్టుకోకపోతే కొత్త లబ్దిదారులకు మూడు సెంట్లు ఇవ్వాలని గతంలో చెప్పిన విషయాన్ని సీఎం గుర్తుచేశారు. అలాగే రెవెన్యూ సమస్యలన్నీ కూడా ఏడాదిలోగా పరిష్కరించాలని సీనియర్ ఐఏఎస్ అధికారి సాయి ప్రసాద్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశించారు. అయితే, కేబినెట్ (మిగతా 2లో)

## అభివృద్ధి పనులపై కేబినెట్‌లో
# కీలక ఆమోదం



- పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణ..
- రూ.9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులు..
- అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్ నిర్మాణం..
- గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్లకు అనుమతి..
- క్వాంటం కంప్యూటింగ్‌లో రూ.1421 కోట్ల పెట్టుబడులు ..
- కేబినేట్ వివరాలు వెల్లడించిన మంత్రి పార్థసారథి..

**అమరావతి, డిసెంబర్ 11 :**
పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో సమగ్ర నీటి నిర్వహణకు సంబంధించి దాదాపు రూ.9,500 కోట్లతో 506 ప్రాజెక్టులకు పరిపాలన అనుమతులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాజధాని అమరావతిలో లోక్‌భవన్, అసెంబ్లీ దర్బార్ హాల్, గవర్నర్ కార్యాలయం, రెండు గెస్ట్ హౌస్‌లు, స్టాఫ్ క్వార్టర్ల నిర్మాణానికి మంత్రివర్గం అంగీకారం లభించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో దాదాపు రెండున్నర గంటల (మిగతా 2లో)

## శీతాకాల విడిదికై
# హైదరాబాద్‌కి ముర్ము
### 17 నుండి 21 వరకు రాష్ట్రపతి పర్యటన
### అధికారులతో సమీక్షించిన సిఎస్ రామకృష్ణారావు

**హైదరాబాద్, డిసెంబర్ 11 :**
శీతాకాల విడిదిలో భాగంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈనెల 17 నుంచి 21 వరకు హైదరాబాద్ రాష్ట్రపతి నిలయంలో బస చేస్తారని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణారావు తెలిపారు. ఐదు రోజులపాటు రాష్ట్రంలో రాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో చేపట్టాల్సిన ఏర్పాట్ల పై గురువారం డా.బి.ఆర్.అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఉన్నతాధికారులతో సమీక్షించారు. రాష్ట్రపతి పర్యటనకు సంబంధిత అధికారులు సమన్వయంతో పని చేసి విస్తృత ఏర్పాట్లు చేయాలని సి.ఎస్. ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ విభాగాలు, రాష్ట్ర ప్రభుత్వ అధికారులు, రాష్ట్రపతి నిలయం అధికారులు సమన్వయంతో ఏర్పాట్లు చేయాలని సూచించారు. పోలీసు శాఖ తగు



భద్రతా, ట్రాఫిక్, బందోబస్త్ ప్రణాళికను రూపొందించాలని, అగ్నిమాపక శాఖ అవసరమైన సిబ్బందితో పాటు తగిన అగ్నిమాపక ఏర్పాట్లు, ఫైర్ టెండర్లను ఏర్పాటు చేయాలని, వైద్య, ఆరోగ్యశాఖ వైద్య బృందాన్ని (మిగతా 2లో)

## ఆందోళన కరంగా
# అమిత్‌షా పరిస్థితి
### ఆయన భాష కూడా సరిగా లేదు..విపక్ష నేత రాహుల్ విమర్శలు

**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 11 :**
ఎన్నికల సంస్కరణలపై లోక్‌సభ సమావేశాల్లో జరిగిన చర్చ సందర్భంగా.. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఆందోళనకరంగా ఉన్నారని కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. ఆయన భాష కూడా స్పష్టంగా లేదని.. అమిత్ షా ప్రసంగాన్ని ఉద్దేశించి అన్నారు. 'బుధవారం నాటి సమావేశంలో.. ఓటు చోరీ అంశంపై మీడియా ముందు నేను చేసిన వ్యాఖ్యలను పార్లమెంట్‌లో చర్చకు తీసుకు రావాలని అమిత్ షాకు సవాల్ విసిరాను. ఆ సమయంలో ఆయన ఆందోళనకరంగా కనిపించారు. భాష కూడా సరిగ్గా లేదు. చేతులు వణుకుతూ కనిపించాయి. ఏ ప్రశ్నకూ నేరుగా సమాధానం చెప్పలేకపోయారు. ఎలాంటి ఆధారాలూ చూపడం లేదు. మానసికంగా ఒత్తిడికి లోనయ్యారు. మీరూ ఆ విషయాన్ని



గమనించే ఉంటారు' అని అమిత్ షానుద్దేశించి రాహుల్ అన్నారు.అయితే.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బీజేపీ వర్గాలు స్పందిస్తూ.. నిన్న చర్చలు జరిగే సమయానికి అమిత్ షా అనారోగ్యానికి గురయ్యారని తెలిపాయి. లోక్ సభలో ప్రసంగించేందుకు లేచి నిల్చున్నప్పుడు ఆయన 102 డిగ్రీల జ్వరంతో ఇబ్బంది పడ్డారని చెప్పాయి. సమావేశం (మిగతా 2లో)

## కాంగ్రెస్ అగ్రనేతలతో
# సిఎం రేవంత్ భేటి

- ఇటీవలి తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌పై వివరణ..
- 13న ఉప్పల్‌లో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌కు మెస్సీ
- మెస్సీ కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వానం..



**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 11 :**
'మెస్సీ గోట్ ఇండియా టూర్' కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలను ఆహ్వానించినట్టు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. దిల్లీ పర్యటన ముగించుకొని హైదరాబాద్ బయలుదేరే ముందు పార్లమెంట్ ఆవరణలో సీఎం మీడియాతో మాట్లాడారు. ఈనెల 13న ప్రముఖ ఫుట్‌బాల్ క్రీడాకారుడు మెస్సీ హైదరాబాద్ వస్తున్నారు. ఒక ప్రముఖ సంస్థ ఏర్పాటు చేసిన కార్యక్రమంలో హాజరు అవుతున్నారు. ముఖ్యమంత్రిగా ఉన్నా కాబట్టి నన్ను కూడా ఒక అతిథిగా పిలిచారు. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ కార్యక్రమానికి ఎలాంటి సంబంధం లేదు. ప్రముఖ క్రీడాకారుడు వస్తున్నారు కాబట్టి ప్రభుత్వం (మిగతా 2లో)

# ఏపీ ఎన్నికల్లో లోపాలు
### ఓటర్ల విశ్వసనీయతను దెబ్బతీసేలా ఈసీ వ్యవహరించవద్దు
### రాజ్యసభలో జరిగిన చర్చలో వైవీ సుబ్బారెడ్డి

**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 11 :**
ఓటర్ల విశ్వసనీయతను దెబ్బతీసేలా ఈసీ వ్యవహరించొద్దని.. ఎన్నికల సంఘం పారదర్శకంగా, స్వతంత్రంగా వ్యవహరించాలని వైఎస్సార్సీపీ ఎంపీ వైవీ సుబ్బారెడ్డి అన్నారు. రాజ్యసభలో ఎన్నికల సంస్కరణలపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం ప్రజాస్వామ్యానికి కస్టోడియన్లా ఉండాలన్నారు. ఏపీ ఎన్నికల అవకతవకలపై వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతుండగా టీడీపీ ఎంపీలు అడ్డుతగిలారు.ఏపీ ఎన్నికలలో అవకతవకలు జరిగాయని.. హడావుడిగా ఎస్ఐఆర్ నిర్వహించడం వల్ల అనేక అనుమానాలు వస్తున్నాయని వైవీ అన్నారు. పని భారంతో బీఎల్వోలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పౌరులకు ఎస్ఐఆర్ పైన తగిన సమాచారం ఇవ్వలేదు. నిజమైన ఓటర్లను తొలగిస్తున్నారు.



ఏపీలో 2024 ఎన్నికల కౌంటింగ్లో అనేక లోపాలు బయటపడ్డాయి" అని వైవీ సుబ్బారెడ్డి వివరించారు."మైదుకూరు నియోజకవర్గంలో ఓటర్ల జాబితాను మించి ఓట్లు (మిగతా 2లో)

# వేగంగా దూసుకెళ్తున్నాం

- పారిశ్రామిక పెట్టుబడులకు సహకరించండి..
- గత 18 నెలల్లో 20లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు..
- రైలుమార్గాలు, తీరప్రాంతాలు, విశాలమైన రోడ్లు, పోర్టులు, ఎయిర్‌పోర్టులతో కనెక్టివిటీ..
- పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూములు అందుబాటులో ..
- పలు కంపెనీలు, డేటా సెంటర్ల రాకతో విశాక విశ్వనగరంగా అభివృద్ధి..
- కెనడియన్ పారిశ్రామిక వేత్తలతో నారా లోకేష్

**అమరావతి, డిసెంబర్ 11 :**
కెనడియన్ పెట్టుబడులకు సహకారం అందించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ సూచించారు. బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అధ్యక్షుడు గోల్డీ హైదర్‌తో మంత్రి లోకేశ్ సమావేశం అయ్యారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై చర్చించారు. స్పీడ్ ఆఫ్ డూయింగ్ విధానాలతో ముందుకెళ్తోందని తెలిపారు. ఏపీలో పారిశ్రామిక పెట్టుబడులకు సహకారం అందించాలని కోరారు. సీఎం చంద్రబాబు నేతృత్వంలో గత 18నెలల్లో ఆంధ్రప్రదేశ్‌కు రూ.20లక్షల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని వివరించారు. 1053 కిలోమీటర్ల సుదూర తీర ప్రాంతం, సువిశాలమైన రోడ్లు, రైలు మార్గాలు, ఆరు ఆపరేషన్ పోర్టులు, ఆరు ఎయిర్ పోర్టులతో విస్తృతమైన కనెక్టివిటీ కలిగి ఉందని తెలిపారు. మరో ఆరునెలల్లో భోగాపురం ఇంటర్‌నేషనల్ ఎయిర్ పోర్టుతోపాటు మూలపేట, మచిలీపట్నం, రామాయపట్నం పోర్టులు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. విశాఖపట్నం-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్‌లో పరిశ్రమల ఏర్పాటుకు అవసరమైన భూమి, మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు. గూగుల్, ఆర్సెలర్ మిట్టల్, రిలయన్స్ వంటి గ్లోబల్ సంస్థలు ఇప్పటికే భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చాయని తెలిపారు. టీసీఎస్ కాగ్నిజెంట్ వంటి ఐటీ కంపెనీలు, డేటా (మిగతా 2లో)



# అభివృద్ధి పనులపై కేబినెట్‌లో కీలక ఆమోదం

(మొదటి పేజి (తరువాయి))

పాటు సాగిన మంత్రివర్గ సమావేశంలో 44 అజెండా అంశాలకు ఆమోదం తెలిపారు. సమావేశం ముగిసిన తర్వాత కేబినెట్ నిర్ణయాలను మంత్రి పార్థసారథి మీడియాకు వివరించారు. 44 అంశాలపై మంత్రివర్గం సుదీర్ఘంగా చర్చించి ఆమోదం తెలిపిందని మంత్రి పార్థసారథి తెలిపారు. అమృత్ 2 లో భాగంగా 2026 మార్చి 31 కల్లా పెండింగ్ పనులు ప్రారంభించాలని కేంద్రం స్పష్టం చేసిందని.. అమృత్ 2లో భాగంగా 506 పెండింగ్ ప్రాజెక్టులను రూ.9,613 కోట్ల నిధులతో చేపట్టేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపిందన్నారు. రూ.163 కోట్లతో అమరావతిలో లోక్ భవన్ నిర్మాణానికి టెండర్లు పిలిచే ప్రతిపాదనలకు ఆమోదం లభించిందన్నారు. ఎల్ 1 బిడ్లను ఆమోదించే బాధ్యతను సీఆర్డీఏ కమిషనర్‌కు అప్పగిస్తూ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అమరావతిలో ఇ 3 రోడ్డు విస్తరణకు ఎల్ 1 బిడ్ ఆమోదానికి అమరావతి డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఎండీకి బాధ్యతలు అప్పగించామన్నారు. సీడ్ యాక్సిస్ రహదారిని 16వ జాతీయ రహదారికి అనుసంధానించే పనులకు రూ.532కోట్ల మేర టెండర్లు పిలిచేందుకు కేబినెట్ ఆమోదముద్ర వేసింది. కుప్పంలో పాలేరు నదిపై చెక్ డ్యాంల నిర్వహణకు పరిపాలన అనుమతులు మంజూరు చేసింది. ఆంధ్రప్రదేశ్ ప్రిజన్స్ అండ్ కరెక్షనల్ సర్వీసెస్ ముసాయిదా బిల్లుపై కేబినెట్‌లో చర్చించారు. ఎస్ఐపీబీలో తీసుకున్న పలు కీలక నిర్ణయాలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రాష్ట్రపెట్టుబడుల ప్రోత్సాహక మండలి సమావేశంలో 26సంస్థల ఏర్పాటుకు సంబంధించి ఆమోదం తెలిపిన దాదాపు రూ.20,444 కోట్ల పెట్టుబడులకు మంత్రివర్గం పచ్చజెండా ఊపింది. వీటి ద్వారా 56వేల పైచిలుకు ఉద్యోగాల కల్పన జరుగనుందని మంత్రి పార్థసారథి తెలిపారు. చిత్తూరు జిల్లా కుప్పంలో పలార్ నదిపై చెక్ డ్యాం నిర్మాణానికి రూ.15.96 కోట్ల నిధులను పెంచే ప్రతిపాదనకు ఆమోదం లభించిందన్నారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో 417 టీచర్ పోస్టులను అప్‌గ్రేడ్ చేసే ప్రతిపాదనకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. సాంఘిక సంక్షేమం విభాగంలో సామాజిక సేవలో అనుభవం ఉన్న వ్యక్తులను చైర్మన్లు, మెంబర్లుగా నియమించే ప్రతిపాదనకు కేబినెట్ ఓకే చెప్పిందన్నారు. దేశంలో తొలి క్వాంటం కంప్యూటర్ అమరావతిలో ఏర్పాటు చేస్తున్న దృష్ట్యా కీలక ప్రతిపాదనకు ఆమోదం తెలిపామని చెప్పారు. క్వాంటం కంప్యూటింగ్‌లో రూ.1421 కోట్ల రూపాయల పెట్టుబడులకు రాష్ట్ర కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. 3057 మందికి క్వాంటం అప్లికేషన్స్‌లో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు ఇచ్చే ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం చెప్పిందని అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ విభాగంలో పెట్టుబడులు పెట్టేందుకు వచ్చిన 11 సంస్థల ప్రతిపాదనలకు ఏపీ కేబినెట్ ఆమోద ముద్ర వేసిందని మంత్రి పార్థసారథి తెలిపారు. క్వాంటం కంప్యూటర్లు తయారు చేయడం కోసం ముందుకు వచ్చిన పలు సంస్థల ప్రతిపాదనలకు, అలాగే క్వాంటం కంప్యూటింగ్ లో శిక్షణ, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వచ్చిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపామన్నారు. ఇటీవల ఎస్ఐపీబీ సమావేశంలో తీసుకున్న పలు పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 14 సంస్థలకు సంబంధించి 20267 కోట్ల రూపాయల పెట్టుబడులకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి పెంచడాన్ని సీఎం చంద్రబాబు ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారన్నారు. విద్యుత్ చార్జీలను రూ. 5.12 నుంచి 4 రూపాయలకు తీసుకురావాలన్నది సీఎం లక్ష్యమని చెప్పారు. దీని కోసం



రాష్ట్రంలో సోలార్ విద్యుత్ ఉత్పత్తి కోసం పలు సంస్థల ప్రతిపాదనలను కేబినెట్ ఆమోదించిందన్నారు. కృష్ణపట్నం పోర్టులో 4731 ఎకరాలు మల్టీ ప్రాడక్ట్ సెజ్ ఏర్పాటు కోసం 2010లో ల్యాండ్ కొనుక్కున్నారని.. అక్టోబర్ 2019లో గత ప్రభుత్వం ఈ భూ కేటాయింపులను రద్దు చేసిందన్నారు. దీన్ని కోర్టు కొట్టి వేయడం వల్ల ప్రాజెక్టు పదేళ్లు ఆలస్యమైనందున పెనాల్టీని రద్దు చేస్తూ కేబినెట్ నిర్ణయం తీసుకుందన్నారు. 3 ఏళ్లలో తొలిదశ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభిం చాలని సమయం ఇస్తూ నిర్ణయం తీసుకున్నట్లు చెప్పారు. మహిళల ప్రపంచ కప్ గెలుపులో విశేష ప్రతిభ చూపిన రాష్ట్ర క్రీడాకారిణి శ్రీ చరణికి ప్రోత్సాహకం ఇవ్వాలని కేబినెట్‌లో నిర్ణయం తీసుకున్నామన్నారు. శ్రీ చరణికి రూ.2.5 కోట్ల నగదు, విశాఖపట్నంలో 500 గజాలు ఇంటి స్థలం ఇవ్వాలని నిర్ణయించినట్లు పార్థసారథి చెప్పారు. గ్రాడ్యుయేషన్ పూర్తయ్యాక గ్రూప్ 1 ఉద్యోగం ఇచ్చే ప్రతిపాదనకు మంత్రి వర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. పీఎం సూర్యఘర్ కింద ఇంటిపై సోలార్ ప్యానళ్లు ఏర్పాటు చేసుకునే బీసీలకు అదనంగా సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. కేంద్రం ఇచ్చే సబ్సిడీకి అదనంగా రాష్ట్ర ప్రభుత్వం రూ.20 వేల అదనపు సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. 200 యూనిట్ల వరకు విద్యుత్ వినియోగం కలిగిన బీసీ వినియోగదారులకు రూ.20 వేల సబ్సిడీ ఇవ్వాలని నిర్ణయించామన్నారు. రూ.5445 కోట్ల అంచనా బడ్జెట్‌తో పీఎం సూర్యఘర్ ప్రాజెక్టును రాష్ట్రంలో అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయించినట్లు మంత్రి చెప్పారు. ÷ుష్ట్రంలో రెవెన్యూ రికార్డుల ట్యాంపరింగ్ విషయంలో ప్రజలు ఇబ్బందులు పడుతున్నట్లు సీఎం తెలిపారన్నారు. ఏడాది కాలంలోనే రెవెన్యూ సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని రెవెన్యూ విభాగాన్ని సీఎం ఆదేశించారని తెలిపారు. 22 ఏ , మ్యుటేషన్, రీ సర్వే సమస్యలన్నింటినీ పూర్తిగా పరిష్కరించాలని.. ఆపై రెవెన్యూ రికార్డులన్నింటినీ బ్లాక్ చైన్ టెక్నాలజీ , క్లౌడ్‌లో సేవ్ చేయాలని సీఎం సూచించినట్లు తెలిపారు. తద్వారా రెవెన్యూ రికార్డులు ట్యాంపరింగ్ కాకుండా శాశ్వత పరిష్కారం కల్పించాలని సీఎం ఆదేశించినట్లు మంత్రి పార్థసారథి పేర్కొన్నారు.

# మైక్రోసాఫ్ట్ భారీ పెట్టుబడులు

## మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల వెల్లడి




**బెంగుళూరు, డిసెంబర్ 11 :**

భారత్‌లోని కృత్రిమమేధ వ్యవస్థకు తగిన రీతిలో మైక్రోసాఫ్ట్ సంస్థ భారీ పెట్టుబడులు పెడుతున్నట్లు మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల తెలిపారు. క్లోడ్ కంప్యూటింగ్ వ్యవస్థను కూడా మైక్రోసాఫ్ట్ మరింత పటిష్టం చేసేందుకు పనిచేస్తున్నట్లు చెప్పారు. మైక్రోసాఫ్ట్ చైర్మెన్, సీఈవో సత్యా నాదెళ్ల ఇవాళ బెంగుళూరులో జరిగిన కార్యక్రమంలో మాట్లాడారు. లక్షలాది మంది భారతీయులకు కృత్రిమ మేధపై శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. భారత్‌లో పెట్టుబడి పెట్టడం ఉత్సాహాన్ని ఇస్తోందన్నారు. ఉత్తమైన మౌలిక సదుపాయాల్ని కల్పించనున్నట్లు చెప్పారు. సుమారు 17.5 బిలియన్ల డాలర్లు పెట్టుబడి పెడుతున్నట్లు సత్యానాదెళ్ల తెలిపారు. ఆసియా ఖండంలోనే మైక్రోసాఫ్ట్‌కు చెందిన అత్యంత భారీ పెట్టుబడి ఇదేఅని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా క్లౌడ్ ఎ÷-లాట్‌ఫామ్ విస్తృతంగా వ్యాపిస్తున్నట్లు మైక్రోసాఫ్ట్ చైర్మెన్ తెలిపారు. అజూర్ కంప్యూటర్ వ్యవస్థపై వర్క్ చేస్తున్నట్లు చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా 70 కన్నా ఎక్కువ సంఖ్యలో డేటా సెంటర్లు ఉన్నాయన్నారు. భారత్‌లోనూ మైక్రోసాఫ్ట్ సెంటర్లు పెరుగుతున్నట్లు ఆయన చెప్పారు. గిట్‌హబ్ లో 2030 నాటికి ఇండియా నెంబర్ వన్‌గా మారుతుందని ఆయన అంచనా వేశారు. భారత్‌లో జియోతోనూ భాగస్వామ్యం ఉందన్నారు. 2026లో కొత్త డేటా సెంటర్ ప్రాంతం ఆపరేషనల్‌గా మారనున్నట్లు నాదెళ్ల చెప్పారు. దక్షిణమధ్య భారతంలో కొత్త డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయబోనున్నట్లు నాదెళ్ల పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌పై సుమారు రెండు కోట్ల మంది భారతీయులకు నైపుణ్య శిక్షణ ఇవ్వనున్నట్లు నాదెళ్ల తెలిపారు. ప్రభుత్వానికి చెందిన ఈ-శ్రమ్ ప్రోగ్రామ్ ద్వారా అసంఘటిత కార్మికులను ఏఐతో చైతన్యపరచవచ్చు అన్నారు. భారత్‌లోని ప్రతి వ్యక్తిని, ప్రతి సంస్థను బలోపేతం చేయడమే తమ లక్ష్యమని నాదెళ్ల పేర్కొన్నారు.

# ఇండిగో బంపర్ ఆఫర్

## ఒక్కో ప్రయాణికుడికి పదివేల గిఫ్ట్ ట్రావెలర్ ఓచర్




**న్యూ ఢిల్లీ, డిసెంబర్ 11 :**

కొన్ని రోజులుగా తీవ్ర సంక్షోభంలో ఇరుక్కున్న దేశీయ విమానయాన సంస్థ ఇండిగో. పరిస్థితులు ఇప్పుడు దాదాపు సాధారణ స్థితికి చేరుకున్నాయి. ఈ నేపథ్యంలో ఆ సంస్థ కీలక నిర్ణయం తీసుకుంది. ఇటీవల.. ఇండిగో ఫ్లైట్ సర్వీసులు రద్దు కావడంతో ఇబ్బందిపడిన ప్రయాణికులకు బంపర్ ఆఫర్ ప్రకటించింది. వారికి పరిహారం కింద రూ.10 వేల విలువైన ట్రావెల్ ఓచర్ అందిస్తామని స్పష్టం చేసింది. ఇండిగో సంస్థకు చెందిన వందలాది విమానాలు ఒక్కసారిగా రద్దవడంతో.. ఈనెల 3, 4 , 5 తేదీలలో ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వేల మంది ప్రయాణికులు ఎయిర్‌పోర్టుల్లో చిక్కుకుని తీవ్ర ఆందోళనకు గురయ్యారు. ఈ నేపథ్యంలో వారికి ఉపశమనం కలిగిస్తూ.. పరిహారం చెల్లించే దిశగా ముందడుగేసింది ఇండిగో. డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా బాధిత ప్రయాణికులకు రూ.5వేల నుంచి రూ.10వేల వరకూ ఎక్స్‌గ్రేషియా అందిస్తున్నట్టు పేర్కొంది. రద్దయిన విమానాల కారణంగా ప్రయాణికులకు కలిగిన అసౌకర్యానికి క్షమాపణలు కోరిన ఇండిగో.. భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చూసుకుంటామంది. కంపెనీ అందించే ఈ ట్రావెల్ ఓచర్ విలువ రూ.10వేల వరకూ ఉండనుంది. రానున్న 12 నెలల్లో తమ సంస్థకు చెందిన ఫ్లైట్లలో ప్రయాణిం చేందుకు వీటిని ఉపయోగించు కోవచ్చని తెలిపింది ఇండిగో. అయితే.. ఏయే ప్రయాణికులకు ఎంత మేర పరిహారం కింద చెల్లిస్తారనే వివరాలపై ఇంకా స్పష్టత రాలేదు.

# నలుగురు ఇంటర్ విద్యార్థినుల ఆత్మహత్యాయత్నం

## ఆసుపత్రికి తరలింపు, పరిస్థితి విషమం

**అనంతపురము, డిసెంబర్ 11 :**

అనంతపురం జిల్లాలో దారుణం జరిగింది. కేఎస్ఆర్ జూనియర్ కాలేజీలో నలుగురు బాలికలు పురుగుమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. నలుగురు విద్యార్థినులు వాస్మోల్ తాగి ఆత్మహత్యయత్నం చేసినట్లు వార్తలు వస్తున్నాయి. నగరంలోని కేఎస్ఆర్ జూనియర్ కళాశాలలో తాడిపత్రి మండలానికి చెందిన ఒకే కుటుంబానికి చెందిన అక్కాచెల్లెళ్లు చదువుతున్నారు. విద్యార్థినుల గురించి తల్లిదండ్రులకు వార్డెన్ వసంత ఫిర్యాదు చేశారు. దీంతో విద్యార్థినులు భయపడి ఆత్మహత్యాయత్నం చేసినట్లు తెలుస్తోంది. ఈ విషయం గమనించిన వార్డెన్ వెంటనే వారిని చికిత్స నిమిత్తం అనంతపురం సర్వజన ఆస్పత్రికి తరలించారు. ఎమర్జెన్సీ వార్డులో వైద్యులు చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం బాలికల పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. విషయం తెలుసుకుని ప్రభుత్వ ఆస్పత్రి వద్దకు విద్యార్థినుల తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు చేరుకున్నారు. బాలికల ఆరోగ్య పరిస్థితిపై వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అయితే, ఆత్మహత్యాయత్నానికి గల కారణాలను వెల్లడించేందుకు నిరాకరిస్తున్నారు కుటుంబ సభ్యులు. ఈ ఘటనతో మిగతా విద్యార్థినులు కూడా తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు.

# పిన్నెల్లి సోదరుల లొంగుబాటు



**మాచర్ల, డిసెంబర్ 11 :**

వైసిపి నేత, మాచర్ల మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డి కోర్టులో లొంగిపోయారు. గురువారం ఉదయం పల్నాడు జిల్లా మాచర్లలోని జూనియర్ అదనపు సివిల్ జడ్జి కోర్టుకు వారిద్దరూ వచ్చారు. ఈ ఏడాది మే 24న పల్నాడు జిల్లా వెల్దుర్తి మండలం గుండ్లపాడులో తెలుగుదేశం పార్టీ నాయకులు జవిశెట్టి వెంకటేశ్వర్లు, జవిశెట్టి కోటేశ్వరరావు దారుణ హత్యకు గురైన విషయం తెలిసిందే. ఈ కేసులో నిందితులుగా ఉన్న వైసిపి మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి (ఏ6), ఆయన సోదరుడు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి (ఏ7) సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు గురువారం మాచర్ల కోర్టులో లొంగిపోయారు. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం పిన్నెల్లి సోదరులు చేసిన అభ్యర్థనను హైకోర్టు తిరస్కరించింది. అనంతరం వారు సుప్రీంకోర్టును ఆశ్రయించగా నవంబర్ 28న సుప్రీంకోర్టు వీరి ముందస్తు బెయిల్‌ను రద్దు చేసి, రెండు వారాల్లోగా కింది కోర్టు ముందు లొంగిపోవాలని ఆదేశాలు జారీ చేసింది. సుప్రీంకోర్టు విధించిన గడువు ముగియనుండటంతో పిన్నెల్లి సోదరులు కోర్టులో లొంగిపోయారు. ఈ క్రమంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు గురజాల సబ్ డివిజన్ పరిధిలో 144 సెక్షన్ విధించారు. దానితోపాటు పోలీస్ యాక్ట్ 30ను అమలు చేస్తున్నారు. . పలువురు వైసీపీ నాయకులకు ముందస్తు చర్యల్లో భాగంగా హౌజ్ అరెస్టు చేశారు.

# అఖండ టికెట్ ధరల పెంపు

## ఉత్తర్వులను తిరస్కరించిన హైకోర్టు

**హైదరాబాద్, డిసెంబర్ 11 :**

నందమూరి బాలకృష్ణ నటించిన 'అఖండ 2: తాండవం' మూవీ రిలీజ్ డేట్ ఏ మూహూర్తంలో ప్రకటించారో కానీ.. వరుసగా అవాంతరాలు ఎదురవుతూనే ఉన్నాయి. తాజాగా ఈ మూవీకి హై కోర్టు మరో షాక్ ఇచ్చింది. మరికొన్ని గంటల్లో మూవీ రిలీజ్ కావాల్సి ఉండగా.. ప్రీమియం షోకు ధరల పెంపుపై ప్రభుత్వ జీవోను హైకోర్టు సస్పెండ్ చేసింది. అంతే కాదు ఫిలిం డెవలప్‌మెంట్ కార్పోరేషన్‌కు, సినీ నిర్మాణ సంస్థకు నోటీసులు జారీ చేసింది. తదుపరి విచారణ నేటికి వాయిదా వేసింది. ఇటీవల రేవంత్ సర్కార్ స్పెషల్ షోతో పాటు టికెట్లు ధరలు పెంచుతూ జారీ చేసిన జీవోను కోర్టు రద్దు చేసింది. అఖండ -2 మూవీకి డిసెంబర్ 12 నుంచి 14 వ తేదీ వరకు టికెట్ ధరలు పెంచుకోవచ్చునని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇటీవల అనుమతి ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ ఉత్తర్వులు ప్రకారం సింగిల్ స్క్రీన్ థియేటర్లో టికెట్ పై రూ.50, మల్టీప్లెక్స్‌లో రూ.100 అదనంగా వసూలు చేసుకోవచ్చునని స్పష్టం చేసింది. అలాగే డిసెంబర్ 11వ తేదీన ప్రీమియర్ షో టికెట్ ధరను రూ. 600గా నిర్ణయించేందుకు సర్కార్ అంగీకరించింది. కాకపోతే టికెట్ ధరల పెంపు ద్వారా వచ్చే లాభాల్లో 20 శాతాన్ని సినీ కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాల్సిందిగా మూవీ మేకర్స్‌కి షరతు విధించింది. ప్రభుత్వం జారీ చేసిన జీవోను రద్దు చేయాలంటూ హైకోర్టును అడ్వకేట్ ఆశ్రయించడం.. ఈ పిటిషన్‌పై విచారణ జరగడం ఆసక్తిగా మారింది. వాస్తవానికి ఈ మూవీ డిసెంబర్ 5వ తేదీన రిలీజ్ కావాల్సి ఉంది. అయితే.. ఈ మూవీపై స్టే విధిస్తూ తీర్పు ఇచ్చింది చెన్నై హై కోర్టు. ఈరోస్ ఇంటర్నేషనల్ సంస్థ తమకు 14 రీల్స్ సంస్థ నుంచి నగదు రావాల్సి ఉందని.. అది క్లీయర్ అయ్యే వరకు ఈ చిత్రం విడుదలను అడ్డుకుంటామని పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై సుధీర్ఘ విచారణ తర్వాత ఈరోస్ మూవీ రిలీజ్‌కు అనుమతి ఇచ్చింది. మొత్తానికి ఈ చిత్రం రేపు.. అంటే శుక్రవారం భారీ అంచనాలతో విడుదల కానుంది. దీంతో మూవీ మేకర్స్‌కు మరో ఎదురు దెబ్బ తగిలినట్లు అయింది.

# ఇంద్రకీలాద్రి కిటకిట

(మొదటి పేజి (తరువాయి))

మూడు హోమగుండాలను ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. 41 రోజులపాటు నియమ నిబంధనలు పాటిస్తూ భవానీలు మాలధారణ చేశారని తెలిపారు. భవాని భక్తుల కోసం ప్రత్యేక క్యూ లైన్లు, వెయిటింగ్ హాల్స్, అదనపు పార్కింగ్, 19 ప్రసాదం కౌంటర్లను ఏర్పాటు చేశామని వెల్లడించారు. ఏపీ నలుమూలల నుంచి 7 లక్షల మంది భక్తులు వస్తారని అంచనా వేస్తున్నామని చెప్పుకొచ్చారు. లక్షలాదిగా తరలివచ్చే భవానీలకు తాగునీరు, ప్రసాదం కొరత లేకుండా అందించేందుకు ఏర్పాట్లు చేశామని తెలిపారు. 950 మంది క్షురకులు 4,000 మంది పోలీసు సిబ్బంది, 370కు పైగా సీసీ కెమెరాలతో భద్రతను పటిష్ఠం చేశామని పేర్కొన్నారు. అన్ని అర్జిత సేవలు డిసెంబర్ 11వ తేదీ నుంచి 16వ తేదీ వరకు నిలిపివేశామని తెలిపారు. గిరి ప్రదక్షిణ మార్గంపై వివరాలను అందించే భవానీ దీక్ష 2025 మొబైల్ యాప్‌ను ఏర్పాటు చేశామని వెల్లడించారు. 9 కిలోమీటర్ల మేర గిరి ప్రదక్షిణ ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు. భక్తులకు ఎప్పటిక ప్పుడు మానిటరింగ్ చేసే విధంగా కమాండ్ కంట్రోల్ రూం ఏర్పాటు చేశామని అన్నారు. సామాన్య భక్తుడికి పెద్దపీఠం వేశామని .. భవానీల కోసం ఉచిత క్యూలైన్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

# మీరు చేయాల్సినవీ నేనే చేయాలా

(మొదటి పేజి (తరువాయి))

సమావేశానికి ఆలస్యంగా వచ్చిన నలుగురు మంత్రులపై సీఎం చంద్రబాబు సీరియస్ అయ్యారు. మంత్రివర్గ సమావేశానికి ఆలస్యంగా వస్తే ఎలా అని ప్రశ్నించారు. కనీసం సరైన క్రమశిక్షణ పాటించాలి కదా అని మందలించారు. మంత్రి మండలి సమావేశం ఉదయం 10:30 గంటలకు అని ముందే తెలుసు కదా అని నిలదీశారు. ఈ సమావేశానికి తగ్గినట్లుగా మంత్రులు ఎందుకు ప్లాన్ చేసుకోవడం లేదని ప్రశ్నించారు. ఈ సారి నుంచి కేబినెట్ భేటీకి ఆలస్యంగా వస్తే సహించేది లేదని మంత్రులకు వార్నింగ్ ఇచ్చారు.

# అమిత్‌షా పరిస్థితి

(మొదటి పేజి (తరువాయి))

ప్రారంభానికి ముందే ఆయన్ను వైద్యులు పరీక్షించి మందులు ఇచ్చారని పేర్కొన్నాయి. కాగా, ఈ చర్చ సందర్భంగా.. అమిత్ షా సుమారు 90 నిమిషాల పాటు మాట్లాడారు. ఓటు చోరీ అంశంపై రాహుల్ చేస్తున్న ఆరోపణల్ని కొట్టిపారేశారాయన. కాంగ్రెస్ పార్టీయే ఓటు చోరీకి పాల్పడిందని, నాయకత్వ లోపమే ఆ పార్టీ ఎన్నికల్లో పరాజయం చెందడానికి కారణమని షా విమర్శించారు.

# సిఎం రేవంత్ భేటి

(మొదటి పేజి (తరువాయి))

నుంచి పూర్తి సహకారం ఇస్తున్నాం. ఢిల్లీలో కలిసిన అందరినీ ఈ కార్యక్రమానికి రావాలని పిలిచానని తెలిపారు. ఈనెల 13న ఉప్పల్ స్టేడియంలో జరిగే ఫుట్‌బాల్ మ్యాచ్‌లో మెస్సీ, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, అంతర్జాతీయ ఫుట్‌బాల్ క్రీడాకారులు పాల్గొంటున్నారు. మెస్సీ పర్యటన, ప్రముఖుల రాక నేపథ్యంలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ఢిల్లీ పర్యటనలో సీఎం రేవంత్ బిజీబిజీగా గడిపారు. ఉదయం పార్లమెంట్‌లో ఏఐసీసీ అధక్షులు మల్లికార్జునఖర్గేతో పాటు రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీతో సమావేశమయ్యారు. ఇటీవల రాష్ట్రంలో నెలకొన్న తాజా పరిణామాలు, గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన అంశాలను వారి దృష్టి తీసుకెళ్లారు. గ్లోబల్ సమ్మిట్‌ను ఏ విధంగా విజయవంతం చేశామనే అంశాలపై చర్చించారు. ఢిల్లీ పర్యటనకు వెళ్లిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి వివేక్‌తో పాటు పార్టీకి చెందిన పలువురు ఎంపీలు వారితో భేటీ అయ్యారు. పార్టీ బలోపేతం, ప్రభుత్వ పనితీరు, సంక్షేమ పథకాల అమలుపై సోనియా, రాహుల్, ప్రియాంకలకు సీఎం రేవంత్ వివరించినట్లు సమాచారం. ఇటీవల నిర్వహించిన గ్లోబల్ సమిట్, పెట్టుబడుల వివరాలను సోనియాకు ఆయన వివరించినట్లు తెలిసింది.

# వేగంగా దూసుకెళ్తున్నాం

(మొదటి పేజి (తరువాయి))

సెంటర్ల రాకతో విశాఖపట్నం విశ్వనగరంగా అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు ఇదే సరైన సమయమని చెప్పుకొచ్చారు. ఏపీలో పెట్టుబడులకు కెనడియన్ పెట్టుబడిదారులను ప్రోత్సహించాల్సిందిగా మంత్రి లోకేశ్ విజ్ఞప్తి చేశారు. ఒట్టావాలో పనిచేస్తున్న తమ సంస్థ కెనడాలోని పారిశ్రామిక సంస్థల సీఈవోలు, వ్యాపారవేత్తలతో దేశ ఆర్థికవ్యవస్థ, పోటీతత్వం, గ్లోబల్ స్థాయి ప్రతిష్ఠను బలోపేతం చేయడానికి కృషిచేస్తోందని బిజినెస్ కౌన్సిల్ ఆఫ్ కెనడా అధ్యక్షుడు గోల్డీ హైదర్ తెలిపారు. ఇంధనం, ఆర్థిక, సాంకేతికత, తయారీ వంటి విభిన్న రంగాల నుంచి 150కు పైగా సంస్థల ప్రతినిధులు బీసీసీలో భాగస్వాములుగా ఉన్నారని తెలిపారు. సంస్థలన్నీ కలిపి 1.7 మిలియన్ కెనడియన్లకు ఉపాధి కల్పించడమేగాక దేశ జీడీపీలో గణనీయమైన వాటా కలిగి ఉందని చెప్పుకొచ్చారు. కృత్రిమ మేధస్సు వినియోగం, సైబర్ సెక్యూరిటీ, టెక్నాలజీ ఆధారిత ఉత్పాదకతలను ప్రోత్సాహిస్తున్నామని వివరించారు. క్లీన్ టెక్నాలజీ, కార్బన్ ప్రైసింగ్ ఫ్రేమ్ వర్క్, సుస్థిర వనరుల అభివృద్ధికి మద్దతు ఇస్తున్నామని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో కెనడియన్ సంస్థల పెట్టుబడులకు తమవంతు సహకారం అందిస్తామని గోల్డి హైదర్ పేర్కొన్నారు.

# హైదరాబాద్‌కి ముర్ము

(మొదటి పేజి (తరువాయి))

అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. రోడ్డు భవనాల శాఖ విభాగం అవసరమైన బారికేడింగ్‌లు, ఇతర ఏర్పాట్లు చేయాలని, జీహెచ్ఎంసీ, పోలీసు శాఖల సమన్వయంతో రోడ్ల మరమ్మతులు చేపట్టాలని, నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా తగు చర్యలు తీసుకోవాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రపతి నిలయంలో 24 గంటలు స్నేక్ క్యాచర్ బృందాన్ని అందుబాటులో వుంచాలని ఆదేశించారు. జీహెచ్ఎంసీ సమన్వయంతో రాష్ట్రపతి నిలయం పరిసరాల్లో కోతుల బెడదను ఎదుర్కొనేందుకు ప్రత్యేక బృందాలను నియమించాలని, అదేవిధంగా తేనెటీగలను పట్టుకోవానికి ముందుస్తు ఏర్పాట్లు చేయాలని జీహెచ్ఎంసీ అధికారులను ఆదేశించారు. సమీక్షా సమావేశంలో డీజీపీ శివధర్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, హోమ్ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సి.వీ ఆనంద్, హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్, ఇంధన శాఖ ముఖ్య కార్యదర్శి నవీన్ మిట్టల్, పొలిటికల్ కార్యదర్శి ఈ. శ్రీధర్, అదనపు డిజిపిలు మహేష్ భగవత్, ఉఊఓఅ కమిషనర్ ఆర్.వి.కర్ణన్, అగ్నిమాపక శాఖ డీజీ విక్రమ్ సింగ్ మాన్, సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ అర. ప్రియాంక, ప్రొటోకాల్ డైరెక్టర్ శివలింగయ్య ఇతర ఉన్నత అధికారులు పాల్గొన్నారు.

# ఏపి ఎన్నికల్లో లోపాలు

(మొదటి పేజి (తరువాయి))

రికార్డు అయ్యాయి. ఫామ్ 20లో మాత్రం జీరో ఓట్స్ రికార్డ్ చేశారు. హిందూపూర్ అసెంబ్లీ నియోజకవర్గంలోనూ ఇదే తరహాలో జరిగింది. మా పార్టీకి పార్లమెంట్ ఎన్నికలకు 472 ఓట్లు వస్తే, అసెంబ్లీ ఎన్నికలకు 1 ఓటు మాత్రమే వచ్చింది. సాంకేతికతను ఉపయోగించి అనేక అక్రమాలకు పాల్పడ్డారు. పోలింగ్ స్టేషన్లలో సీసీ ఫుటేజ్ను కూడా ఇవ్వడం లేదు. సాయంత్రం 6 తర్వాత పోలింగ్ శాతం ఆకస్మాత్తుగా పెరగడం దేనికి సంకేతం" అంటూ వైవీ సుబ్బారెడ్డి ప్రశ్నించారు.

## పల్స్ పోలియో నిర్వహణపై సమావేశం

**ఆత్మకూరు, డిసెంబర్ 11:**
ఆత్మకూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 21న జరిగే పల్స్ పోలియోపై సన్నాహక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి సబిహా సుల్తానా మాట్లాడుతూ మండల పరిధిలో 34 పల్స్ పోలియో కేంద్రాలు ఏర్పాటు చేసి ఐదు సంవత్సరాల లోపు పిల్లలందరికి పల్స్ పోలియో చుక్కలు అందజేస్తామన్నారు. 21వ తేదీ ఆదివారం అయినప్పటికీ ఆరోజు పిల్లలందరూ అందుబాటులో ఉండేలాగా చూడవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా ఎంపీడీవో జీ.లక్ష్మీనరసింహ మాట్లాడుతూ మండలంలోని అందరూ అధికారులు ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి సహకరించాలని, పిల్లలు భవిష్యత్తులో పోలియో బారిన పడకుండా చూడడానికి జరిగే ఈ పల్స్ పోలియో కార్యక్రమం ప్రతి ముఖ్యమైనదని పేర్కొన్నారు. పాఠశాలల ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు 21న ఆదివారము పోలియో చుక్కలు వేయడానికి అనుకూలంగా ఏర్పాట్లు చేయవలెనని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ లు నరసింహారెడ్డి, రామాంజనేయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్ లావణ్య అధికారులు పాల్గొన్నారు.



పల్స్ పోలియో నిర్వహణపై సన్నాహక సమావేశం నిర్వహించిన దృశ్యం

## ఏపీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావును కలిసిన కడప జోనల్ చైర్మన్ పూల నాగరాజు

**గుత్తి, డిసెంబర్ 11:**
ఏపీ ఎస్ ఆర్ టి సి పరిధిలోని కడప జోన్‌లో గల వివిధ ప్రాంతాల్లోని శిథిలావస్థకు చేరుకున్న ఆర్టీసీ బస్ డిపోలకు వెంటనే మరమ్మతు చేయాలని కళ్యాణదుర్గం రాయదుర్గం అనంతపురం తదితర ప్రాంతాల నుండి వివిధ ప్రధాన నగరాలకు ఆదనపు బస్సు సర్వీసులు ఏర్పాటు చేయాలని కోరుతూ గురువారం ఏపీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావును కడప జోనల్ చైర్మన్ పూల నాగరాజు కోరారు. గురువారం విజయవాడలోని ఏపీఎస్ఆర్టీసీ హౌస్‌లో మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమలరావును మర్యాదపూర్వకంగా కలిసి వివిధ సమస్యలపై వినతి పత్రం అందజేశారు. గుత్తి, రాయదుర్గం బస్ స్టేషన్‌ల ఆధునీకరణ పనుల మంజూరు, రాయదుర్గం డిపో నుండి వెన్నెల, సూపర్ లగ్జరీ స్పెషల్ సర్వీస్‌లను బెంగళూరు, విజయవాడ కు నడపాలని, కడప జోన్ పరిధిలో శిథిలావస్థలో ఉన్న బస్ స్టేషన్లను పూర్తిగా ఆధునీకరించాలని కోరారు.



ఆర్టీసీ ఎండి ద్వారకా తిరుమలరావును కలిసిన కడప జోనల్ చైర్మన్ పూల నాగరాజు

## పేదల గుడిసెలకి పట్టాలివ్వాలి

### సిపిఎం ఆధ్వర్యంలో నిరసన

**గుత్తి, డిసెంబర్ 11:**
327 సర్వే నంబర్‌లో పేదలు వేసుకున్న గుడిసెలకి పట్టాలు ఇవ్వాలని సిపిఎం ఆధ్వర్యంలో ఎమ్మార్వో కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. అనంతరం డిప్యూటీ తహసీల్దార్ సూర్యనారాయణకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా అనేక మంది నిరుపేదలు ఇంటి స్థలాలు లేక ఇల్లు నిర్మించుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. అద్దె ఇళ్లలో ఉంటూ కిరాయిలు చెల్లించలేక సకాలంలో ఉపాధి లభించకపోవడంతో కుటుంబాలు పోషించుకోవడంతో పాటు పిల్లలను చదివించుకోవడానికి నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. రెవిన్యూ అధికారులు సకాలంలో విచారణ జరిపి అర్హులైన పేదలందరికీలోపట్టాలి ఇవ్వాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి వి నిర్మల, మహిళా సంఘం మండల కార్యదర్శి రేణుక, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి మల్లేష్, కె వి ఎస్ మండల కార్యదర్శి మల్లికార్జున, సిఐటియు సహాయ కార్యదర్శి రమేష్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి నవీన్, రామేశ్వరి ,నారాయణస్వామి, వన్నూరమ్మ, ఊర్మిళ, జయమ్మ పాల్గొన్నారు


డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న సిపిఎం నాయకులు

## అనారోగ్యంతో కళాకారుడు హుసేన్ పీరా మృతి

### షిరిడీ సాయిబాబా కళాసమితి సంతాపం ..

**పామిడి, డిసెంబర్ 11:**
మండల పరిధిలోని ఓబుళాపురం గ్రామానికి చెందిన షిరిడీ సాయిబాబా కళాసమితి సీనియర్ కళాకారుడు హుసేన్ పీరా (76) అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న కళాసమితి అధ్యక్షుడు సి.వెంకటరామిరెడ్డి అలియాస్ దేవుడు, ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నాగరాజు పామిరెడ్డి, చంద్రశేఖరరెడ్డి క్లారినెట్ మాణిక్యం, తబలా వెంకటేష్, హార్మోనిస్ట్ సుంకన్న గురువారం గ్రామానికి చేరుకుని హుసేన్ పీర మృతదేహాన్ని సందర్శించి పూలమాలలతో నివాళి అర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సీనియర్ కళాకారుడిగా అనేక సేవలను అందించిన హుసేన్ పీర అనారోగ్యంతో మృతి చెందటం బాధకారం అంటూ శిరిడి సాయిబాబా కళాసమితి తీరనిలోటు అన్నారు. ఆందోళన చెందవద్దని ధైర్యంగా ఉండాలని మేమంతా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.




హుసేన్ పీరా మృతదేహాన్ని సందర్శించి సంతాపం తెలుపుతున్న షిరిడీ సాయిబాబా కళాసమితి సభ్యులు

## వాజ్‌పేయి విగ్రహావిష్కరణకు తరలిరండి

### బిజెపి మండల అధ్యక్షుడు కురబ తిప్పేస్వామి..

**కనేకల్, డిసెంబర్ 11:**
మాజీ ప్రధాని భారతరత్న, అజాతశత్రువు, అటల్ బిహారీ వాజ్ పేయ్ విగ్రహావిష్కరణకు భారీ ఎత్తున బిజెపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు, ప్రజలు భారీ సంఖ్యలో తరలిరావాలని కనేకల్ మండలం బిజెపి నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం అనంతపురంలోని గుత్తి రోడ్డులో 1 గంటకు విగ్రహావిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీలో ఉన్న టిడిపి నాయకులు జనసేన నాయకులు పెద్ద సంఖ్యలో హాజరవుతారు అన్నారు. కాబట్టి ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని తప్పకుండా విగ్రహావిష్కరణకు భారీ సంఖ్యలో తరలివచ్చి కార్యక్రమాన్ని జయప్రదం చేయవలసిందిగా పిలుపునిచ్చారు . ఈ కార్యక్రమంలో మండల బిజెపి ఉపాధ్యక్షుడు బ్రహ్మసముద్రం కురబ నాగరాజు మండల బిజెపి ప్రధాన కార్యదర్శి క్రాంతి కుమార్ యాదవ్ కొత్త వన్నూరు స్వామి యాదవ్ పిలుపునిచ్చారు.


వాజేపేయ్ విగ్రహావిష్కరణకు తరలిరావాలని ప్రచారం చేస్తున్న కనేకల్ మండలం బిజెపి నాయకులు

## మహర్షి వాల్మీకి విగ్రహ ప్రతిష్ఠకు విరాళం

**డి హిరేహాల్, డిసెంబర్ 11**
డి హిరేహాల్ మండలం పరిధిలోని దొడగట్ట గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వాల్మీకి మహర్షి నూతన విగ్రహ ప్రతిష్టాపనకు ఏర్పాట్లు చురుకుగా సాగుతున్నాయి. మహర్షి విగ్రహ ప్రతిష్టాపనకు హెచ్ సిద్ధాపురం గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త బోయ వన్నూరు స్వామి తనవంతుగా15000 వేల రూపాయలు విరాళాన్ని బుధవారం వాల్మీకి మహర్షి కమిటీ సభ్యులు అయిన రామాంజనేయులు నాగలాపురం నారాయణస్వామి లకు అందజేశారు. వాల్మీకి మహర్షి సందేశాలు, సమాజానికి మార్గదర్శకావాలి అంటూ బిజెపి కార్యకర్త బోయ వన్నూరు స్వామి పేర్కొన్నారు. అదేవిధంగా ఈ తరం యువతకు చేరవేయాలన్న ఉద్దేశంతోనే తనవంతుగా సహాయ సహకారాలు అందిస్తానని వన్నూర్ స్వామి అన్నారు. ప్రతి గ్రామంలో మహర్షి వాల్మీకి విగ్రహాన్ని ప్రతిష్టాపన చేస్తూ రాబోయే తరాలకు మార్గదర్శిగా ఉండేందుకు ప్రతి ఒక్కరు ఇలాంటి బృహత్తరమైన కార్యక్రమం చేపట్టాలని ఆయన కోరారు. వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం పనులు వేగవంతంగా జరుగుతున్నాయని కమిటీ సభ్యులు బోయ రామాంజనేయులు తెలిపారు.


కమిటీ సభ్యులకు విరాళం అందజేస్తున్న బిజెపి కార్యకర్త బోయ వన్నూరు స్వామి

## డిజిటల్ పాలనలో రాష్ట్రంలోనే కృష్ణా జిల్లా కలెక్టర్ మొదటి స్థానం

**మచిలీపట్నం, డిసెంబర్ 11:**
డిజిటల్ పాలనలో రాష్ట్రంలోనే కృష్ణా జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ మొదటి స్థానంలో నిలిచి అందరికీ ఆదర్శప్రాయులయ్యారని సంయుక్త కలెక్టర్ ఎం నవీన్ కొనియాడారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్ల పనితీరుపై ర్యాంకులు ప్రకటించారు. అందులో కృష్ణా జిల్లా కలెక్టర్ మొదటి స్థానంలో నిలిచారు. జిల్లా కలెక్టర్ 1,482 ఈకార్యాలయ దస్త్రాలు స్వీకరించగా అందులో 1,469 దస్త్రాలను వేగవంతంగా పరిష్కరించారు. సగటు స్పందన సమయం 14 గంటల 42 నిమిషాలుగా నమోదయింది. ఈ డిజిటల్ పాలనలో కృష్ణాజిల్లా అందరికీ ఆదర్శంగా నిలిచింది . ఈ నేపథ్యంలో సంయుక్త కలెక్టర్ ఆధ్వర్యంలో అధికారులందరూ జిల్లా కలెక్టర్ ను శాలువలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తన వద్దకు వచ్చిన ఏ దస్త్రము ఎక్కువ కాలం ఉంచుకోకుండా సత్వరమే పరిష్కరించడమే తన లక్ష్యమన్నారు.దస్త్రాల పరిష్కారంలో సంయుక్త కలెక్టర్ కూడా 3 వ స్థానంలో నిలిచారని చెప్పారు. జిల్లా అధికారులు కూడా వారి పరిధిలో దస్త్రాల పరిష్కారంలో ఏ మేరకు శ్రద్ధ కనబరుస్తున్నారో పరిశీలించి జిల్లాలో కూడా అధికారులకు ర్యాంకులు ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, కె ఆర్ ఆర్ సి ఎస్ డి సి శ్రీదేవి, డ్వామా , డి ఆర్ డి ఏ పి డి లు శివప్రసాద్, హరిహరనాథ్, జడ్పీ సీఈఓ కే. కన్నమ నాయుడు, రహదారులు భవనాల ఈఈ లోకేష్, డీఈవో సుబ్బారావు, డిఎస్ఓ మోహన్ బాబు, డిఎంహెచ్వో డాక్టర్ యుగంధర్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్ పద్మావతి, జిల్లా ఉద్యాన అధికారి జె .జ్యోతి ఆర్డబ్ల్యూఎస్-ఎస్ఈ సోమశేఖర్ తదితర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీ

### ఆహార కమిషన్ సభ్యులు గంజిమలదేవి ..

**ఆత్మకూరు, డిసెంబర్ 11 :**
ఆత్మకూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్, కేజీబీవీ పాఠశాలను రాష్ట్ర ప్రభుత్వం ఆహార కమీషన్ సభ్యులు గంజిమలదేవి ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా రాగి జావా, ఆహార పదార్థాలు అయిన ఎగ్ కరి, ఫలావు, మొదలైన వాటిని పరిశీలించి, భోజనం చేయడం గురించి పిల్లలతో మాట్లాడి వివరంగా తెలుసుకున్నారు. కోడిగుడ్లు నాణ్యత గురించి తెలుసుకోవడానికి బరువు తూచి కొన్ని లోపాలున్నాయి వాటిని సరిచేసుకోవాలని హెచ్ఎంను ఆదేశించారు. అనంతరం వంట సిబ్బందికి సన్మానం చేశారు. అలాగే ఆత్మకూరు కేజీబీవీ పాఠశాలలను సందర్శించారు. వంటగది డైనింగ్ హాలు పరిశుభ్రత పరిశీలించారు. స్టాక్ రిజిస్టర్ ను పిల్లలు స్పందించే ఆహార నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థినుల సాధక బాధకాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో ఎంఈఓ లు నరసింహారెడ్డి, రామాంజనేయులు, ఎంపిడిఓ లక్ష్మీనరసింహ, డివైఈఓ తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరు కేజీబీవీ లో విద్యార్థినులతో మాట్లాడుతున్న ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమలదేవి


ఆత్మకూరు హైస్కూల్లో మధ్యాహ్నం భోజనం పరిశీలిస్తున్న ఆహార కమిషన్ సభ్యులు గంజిమలదేవి

## తాడిపత్రికి చేరుకున్న జేసీ ప్రభాకర్ రెడ్డి

### ఆలయాల్లో ప్రత్యేక పూజలు ..

**తాడిపత్రి, డిసెంబర్ 11:**
భుజానికి శస్త్ర చికిత్స చేయించుకుని విశ్రాంతి తీసుకున్న మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి గురువారం హైదరాబాద్ నుండి భారీ కాన్వాయితో తాడిపత్రికి చేరుకున్నారు. ఈ సందర్భంఠ పట్టణంలోని పెన్నా నది పరివాహక ప్రాంతంలో వెలసిన చారిత్రాత్మక శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామి క్షేత్రంలో అర్చకులు జేసీ ప్రభాకర్ రెడ్డికి శాలువ కప్పి సత్కరించారు. శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకొని విశేష పూజలు గావించారు. శ్రీ రాజ రాజేశ్వరి దేవి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మరొక పురాతనమైన ఆలయమైన శ్రీ చింతల వెంకటరమణ స్వామి దేవాలయంలో అర్చకులు జేసీ ప్రభాకర్ రెడ్డికి శాలువ కప్పి సత్కరించారు. చింతల రాయునికి ప్రత్యేక పూజలు చేశారు.


శ్రీ బుగ్గ రామలింగేశ్వర స్వామిని దర్శించుకుంటున్న జేసీ ప్రభాకర్ రెడ్డి


శ్రీ రాజరాజేశ్వరీ దేవిని దర్శించుకుంటున్న జేసీ ప్రభాకర్ రెడ్డి. చింతల రాయునికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న దృశ్యం


అనంతపురం వెళ్తున్న సిపిఐ నాయకులు, కార్యకర్తలు

## సిపిఐ ఆత్మీయ సమ్మేళనానికి తరలివెళ్లిన గుత్తి నాయకులు

**గుత్తి, డిసెంబర్ 11:**
అనంతపురం జిల్లా కేంద్రంలోని లలిత కళాపరిషత్‌లో గురువారం జరిగిన సభలో పాల్గొనటానికి గుత్తి మండలం నుండి పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు కార్యకర్తలు తరలివెళ్లారు. సిపిఐ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా భారతదేశ గడ్డమీద వందేళ్ల సిపిఐ అమరవీరుల కుటుంబాల ఆత్మీయ సమ్మేళనం త్యాగాలను స్మరించుకోవటానికి భవిష్యత్తు కార్యాచరణ రూపొందించి సిపిఐ పార్టీని ప్రజలకు మరింత చెరువు చేయటానికి తీసుకోవాల్సిన కార్యాచరణ పై జిల్లా కేంద్రంలో జరగనున్న సభలో చర్చించడం వందేళ్ళ పోరాట స్ఫూర్తితో కృత్తి మండలం నుండి పెద్ద సంఖ్యలో సిపిఐ పార్టీ నాయకులు కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలోజి రామదాసు రాజు నరసింహయ్య మమ్మదా గోపాల్ సూరి గంపన్న నారాయణ తదిరులు బయలుదేరి వెళ్లారు.


రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చరణ్

## రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

**తాడిపత్రి, డిసెంబర్11:**
మండల పరిధిలోని సజ్జలదిన్నె గ్రామం సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ద్విచక్ర వాహనదారుడు బండి చరణ్ (20) దుర్మరణం పాలైనాడు. రూరల్ సీఐ శివగంగాధరరెడ్డి తెలిపిన వివరాల మేరకు అవుకు మండలం రామాపురం గ్రామానికి చెందిన బండి ఆనంద్ కుమారుడు బండి చరణ్, మద్దిలేటి అనే వ్యక్తులు ద్విచక్ర వాహనంలో బుగ్గ నుండి తాడిపత్రికి వస్తూ ఉండగా, సజలదిన్నె గ్రామ సమీపంలో ఎస్సార్ విలాస్ వద్ద రహదారిలో ముందు వెళ్తున్న లారీ డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో వెనుక ద్విచక్ర వాహనంలో వెళ్తున్న చరణ్ లారీకి వెనక వైపున ఢీకొనదంతో బలమైన గాయాలు తగిలి అక్కడికక్కడే మృతిచెందాడని, మద్దిలేటికీ స్వల్ప గాయాలు అయ్యాయని తెలిపారు. కేసు నమోదు చేసి, దర్యాప్తు చేపట్టామని తెలిపారు.

## వడ్డే వెంకట్‌ను వరించిన ఉమ్మడి అనంత జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పదవి

**అనంతపురము రూరల్, డిసెంబర్ 11:**
ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత వడ్డే వెంకట్ ని కూటమి రాష్ట్ర ప్రభుత్వం నియమించింది. ధర్మవరానికి చెందిన ఆయన వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గా ఉన్నారు. గురువారం సాయంత్రం రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రంలో 13 జిల్లాలకు జిల్లా గ్రంథాలయ సంస్థల చైర్మన్లను నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తెలుగుదేశం పార్టీ ప్రతిపక్షంలో ఉన్న సమయంలో ఆ పార్టీ వడ్డెర సాధికార సమితి రాష్ట్ర కన్వీనర్ గా వడ్డే వెంకట్ రాష్ట్ర వ్యాప్తంగా తిరిగి వడ్డెర్లను ఏకం చేసి పార్టీ విజయానికి కృషి చేశారు. వడ్డే వెంకట్ సేవలను గుర్తించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నేత నారా లోకేష్ లు ఆయనను ఉమ్మడి అనంతపురం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా నియమించారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ , ఉమ్మడి జిల్లా టిడిపి కోఆర్డినేటర్ కోవెలమూడి నాని, ఉమ్మడి అనంతపురం జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపీలకు వడ్డే వెంకట్ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన ఈ బాధ్యతలను సక్రమంగా నెరవేర్చి ఉమ్మడి అనంతపురం జిల్లాలో గ్రంథాలయాలను బలోపేతానికి కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా వడ్డే వెంకట్ కి ఉమ్మడి అనంతపురం జిల్లా టీడీపీ నేతలు, రాష్ట్ర వడ్డెర సంఘం నేతలు అభినందనలు తెలిపారు.



## టిటిడి డైరీలు, క్యాలెండర్లకు భక్తుల నుండి విశేష స్పందన

**తిరుమల, డిసెంబర్ 11:**
టీటీడీ ముద్రించిన 2026 సంవత్సర క్యాలెండర్లు, డైరీలకు దేశ విదేశాలలోని శ్రీవారి భక్తుల నుండి విశేష స్పందన వస్తోంది. శ్రీవారి భక్తుల సౌకర్యార్థం టీటీడీ 2026 సంవత్సరం 12 పేజీల క్యాలెండర్లు 13 లక్షలు, 6 పేజీల క్యాలెండర్లు 75 వేలు, పెద్ద డైరీలు 8.50 లక్షలు, చిన్నడైరీలు 3 లక్షలు, టేబుల్ టాప్ క్యాలెండర్లు 1.50 లక్షలు, శ్రీవారి పెద్ద క్యాలెండర్లు 2.50 లక్షలు, శ్రీ పద్మావతి అమ్మవారి పెద్ద క్యాలెండర్లు 10 వేలు, శ్రీవారు, శ్రీపద్మావతి అమ్మవారి క్యాలెండర్లు 3 లక్షలు, టీటీడీ స్థానిక ఆలయాల క్యాలెండర్లు అందుబాటులో ఉంచింది.


శ్రీ లక్ష్మీదేవికి పూలతో అలంకరణ

## నేడు వీరాపురంలో శ్రీ లక్ష్మీదేవి మండల పూజ

**అమరాపురం , డిసెంబర్ 11:**
మండల పరిధిలో వీరాపురం గ్రామంలో నూతనంగా నిర్మాణం చేపట్టిన లక్ష్మీదేవి విగ్రహ ప్రతిష్టాపన జరిగి 41 రోజులు పూజలు అందుకొని మండల పూజ నేడు శుక్రవారం ఉదయం 9 గంటలకు హెూమం, శ్రీ లక్ష్మీదేవికి పూలతో అలంకరణ, మహా మంగళహారతి,, గ్రామ మహిళలచే హారతి ఉత్సవాలు, వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు ప్రధాన అర్చకులు జోగప్ప స్వామి సిద్ధార్థ స్వామి తెలిపారు. రాత్రి భజన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి రావాలని వారు కోరారు.

## నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమం

**విజయవాడ, డిసెంబర్ 11:**
ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), కేశినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్ సంస్థ సహకారంతో హైదరాబాద్ ఎన్.ఐ.ఆర్.డి.పి.ఆర్., ఎప్.డి.డి.ఐ సంస్థల్లో అందిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణను ఎన్టీఆర్ జిల్లాకు చెందిన ఎస్‌హెచ్‌జీ మహిళలు సమర్ధంగా వినియోగించుకుంటూ తమ జీవనోపాధి అవకాశాలను విస్తరించుకుంటున్నారు.నాలుగవ రోజు గురువారం ఎన్.ఐ.ఆర్.డిలో ఎస్.హెచ్.జి మహిళలు పొందిన శిక్షణ వివరాలను తెలియజేస్తూ ఎంపీ కేశినేని శివనాథ్, కేశినేని ఫౌండేషన్ కార్యాలయం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఎన్.ఐ.ఆర్.డి లో హ్యాండ్ మేడ్ పేపర్ ఉత్పత్తుల తయారీకి సంబంధించి గాంధీ హ్యాండ్ మేడ్ పేపర్ యూనిట్ అధికారి జె.రవీంద్రరావు నేతృత్వంలో పల్ప్ తయారీ, షీట్ నిర్మాణం, స్క్రీన్ ప్రింటింగ్, ఎన్వలప్ కవర్స్, పెన్‌స్టాండ్ తయారీ పై అవగాహన శిక్షణ తరగతులు నిర్వహించారు. అనంతరం వీటిని ఎలా తయారు చేయాలో శిక్షణ ఇచ్చారు. హెూమ్ బెస్ట్ ప్రొడక్ట్స్ తయారీ కి సంబంధించి ఉత్తమ్ ఇండస్ట్రీస్ కు చెందిన మానస నేతృత్వంలో మల్టీపర్పస్ లిక్విడ్ , గ్లాస్ క్లీనర్ తయారీ పై అవగాహన శిక్షణ తరగతులు నిర్వహించి ప్రాక్టికల్స్ చేయించారు. ఇక గచ్చిబౌలి లో ఎప్.డి.డి.ఐ లో లెదర్, నాన్ లెదర్ , గార్మెంట్స్ పై శిక్షణ పొందుతున్న మహిళలు గార్మెంట్స్ తయారీ పై శిక్షణ తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఐ.ఆర్.డి సీనియర్ కన్సల్టెంట్ మహ్మద్ ఖాన్, ప్రొఫెసర్స్ డాక్టర్ కతిరేషన్, ఎన్టీఆర్ జిల్లా రూరల్ ఎన్.ఐ.ఆర్.డి కో- ఆర్డినేటర్ సొంగా సంజయ్ వర్మ లతో తదితరులు పాల్గొన్నారు.


ప్రజాదర్బార్‌లో వినతులు స్వీకరిస్తున్న నేతలు

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బార్ లక్ష్యం

**విజయవాడ, డిసెంబర్ 11:**
ప్రజా సమస్యల పరిష్కారంలో ఎలాంటి జాప్యం జరగకూడదనే ఉద్దేశ్యంతో ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ దూండీరాకేష్, రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి ఎమ్.ఎస్.బేగ్, టిడిపి మైనార్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఫతావుల్లా తెలిపారు. పశ్చిమ నియోజకవర్గం 43వ డివిజన్ లో ఊర్మిళ నగర్ వీఎంసీ పార్క్ రోడ్ లో గల 43వ డివిజన్ తెలుగుదేశంపార్టీ కార్యాలయం నందు ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు గురువారం ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో కలిసి పశ్చిమ నియోజకవర్గ టిడిపి నాయకులు ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ ప్రజాదర్బార్ కి అధిక సంఖ్యలో ప్రజలు తమ సమస్యలు చెప్పుకునేందుకు తరలివచ్చారు. టిడిపి నాయకులు ప్రజలతో స్వయంగా మాట్లాడి వారి నుంచి ఆర్జీలు స్వీకరించారు. ప్రతి అర్జీపై సంబంధిత శాఖల అధికారులకు దిశానిర్దేశం చేశారు. సమస్యల పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అధికారులు కొన్ని అర్జీలను అక్కడిక్కడే పరిష్కరించారు. ఈ ప్రజా దర్బార్ లో రేషన్ కార్డ్ మ్యాపింగ్, కొత్త రేషన్ కార్డ్, టిడ్కో ఇళ్లు, ఇంటి స్థలాలు, వితంతు, ఒంటరి మహిళల పెన్షన్లు, దివ్యాంగుల పెన్షన్లు, ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ సమస్యలు, సీనియర్ సిటిజన్ సమస్యలపై ప్రజలు ఎక్కువగా ఆర్జీలు పెట్టుకున్నారు.
ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఎంపీ కేశినేని శివనాథ్ ఆదేశాల మేరకు ప్రతి వారం పశ్చిమ నియోజకవర్గంలో ప్రజాదర్బార్ నిర్వహించటం జరుగుతుందన్నారు. ఈ ప్రజా దర్బార్ లో వచ్చిన ఆర్జీలకు వారం, పదిహేను రోజులలోపు పరిష్కారం చూపించే దిశగా ఎంపీ కేశినేని శివనాథ్ ప్రభుత్వాధికారులతో కలిసి చర్యలు తీసుకుంటారని తెలిపారు. అధిక సంఖ్యలో వచ్చిన ఆర్జీలను పి.జి.ఆర్.ఎస్ ఆన్ లైన్ ద్వారా వివిధ శాఖలకు పంపించటం జరిగిందన్నారు.
ఈ కార్యక్రమంలో 43వ డివిజన్ ప్రెసిడెంట్ మొరబోయిన రాంబాబు, రాష్ట్ర తెలుగు మహిళ ఉపాధ్యక్షురాలు షేక్ ఆషా, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగ అధ్యక్షుడు సోలంకి రాజు, కార్పొరేటర్ ఉమ్మడి చంటి, టి.ఎన్.ఎస్.ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.చరణ్ సాయి యాదవ్, పశ్చిమ నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు ఆర్.మాధవ, నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షుడు నమ్మి భాను ప్రకాష్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు పత్తి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ఉన్నత పాఠశాలల తనిఖీ

### ఎం ఇ ఓ - 2 చంద్రశేఖర్ నాయుడు..

**అగళి, డిసెంబర్ 11:**
మండలంలోని ఇరిగేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కేజీబీవీ ఆదర్శ పాఠశాలలను గురువారం మండల విద్యాశాఖ అధికారి-2 చంద్రశేఖర్ నాయుడు సందర్శించారు.కేజీబీవీ పాఠశాలకు ఉదయం ప్రార్థన సమయానికి వెళ్లి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి శుక్రవారం పాఠశాలల్లో జెండాను ఎగురవేసి విద్యార్థులలో దేశభక్తిని పెంపొందించాలని ఉపాధ్యాయులకు మండల విద్యాశాఖ అధికారి -2 సూచించారు. అదేవిధంగా వందరోజుల ప్రణాళికలో బాగంగా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు జరిగిన సమ్మేటివ్ అసెస్మెంట్ పరీక్షల ప్రశ్నాపత్రాల మూల్యాంకనం అసెస్మెంట్ పుస్తకాలలో విద్యార్థులు రాసిన సమాధానాలను పరిశీలించడం జరిగింది. ఉదయం 8 గంటలకు రావలసి ఉండగా గణిత ఉపాధ్యాయుడు దస్తగిరి నిర్ణీత సమయానికి 10 నిమిషాల ముందు ఏడు గంటల యాభై నిమిషాలకే


ఇరిగేపల్లి పాఠశాలను సందర్శించిన ఎంఈఓ - 2 చంద్రశేఖర్ నాయుడు

హాజరైనారని తెలిపారు.అలాగే మధ్యాహ్న భోజనం రికార్డులను ఉపాధ్యాయుల హాజరు విద్యార్థుల హాజరు ఇతర రికార్డులను తనిఖీ చేసారు.అన్ని సక్రమంగా ఉన్నాయని ఎంఈఓ - 2 అన్నారు.

# పార్టీ అభివృద్ధికి కష్టపడి పనిచేస్తా..

### మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు ..

**రోళ్ల, డిసెంబర్ 11 :**
తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి నిరంతరం కష్టపడి పనిచేస్తానని మడకశిర మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు పేర్కొన్నారు. శిక్షణ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు అమరావతిలోని మంగళగిరి తెలుగుదేశం పార్టీ సెంట్రల్ కార్యాలయం లో కన్వీనర్ లు మండల ప్రధాన కార్యదర్శులకు రెండు రోజుల పాటు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.మడకశిర శాసనసభ్యులు ఎం.యస్ రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షులు మండల ప్రధాన కార్యదర్శిల శిక్షణా కార్యక్రమంలో మడకశిర మండలం నుంచి కన్వీనర్ నాగరాజు మండల ప్రధాన కార్యదర్శి మారుతీరెడ్డి,అగళి మండలం నుంచి కన్వీనర్ తిప్పేస్వామి, మండల ప్రధాన కార్యదర్శి విశ్వనాధ్ యాదవ్ లు పాల్గొన్నారు.
శిక్షణ కార్యక్రమంలో మడకశిర మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు


మాట్లాడుతున్న మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు. పాల్గొన్న కన్వీనర్ నాగరాజు మండల ప్రధాన కార్యదర్శి మారుతీరెడ్డి

మాట్లాడుతూ మండల పార్టీ అధ్యక్షులు అయిన తర్వాత తన అనుభవాలను వివరిస్తూ తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తానని తెలియజేసారు.

# వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే శ్రీధర్ రెడ్డి

**నల్లమాడ, డిసెంబర్ 11:**
నల్లమాడ మండలంలోని మసకవంకపల్లి గ్రామ సర్పంచ్ రామ్మోహన్ రెడ్డి ఏకైక కుమార్తె దేవయాని వివాహ మహెూత్సవానికి హాజరైన మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి వధూవరులను ఆశీర్వదించారు. ఓడిసి మండలం మామిళ్ళకుంట్లపల్లి గ్రామానికి చెందిన ఎద్దుల శంకర్ రెడ్డి కుమారుడు భాను ప్రకాష్ రెడ్డి తో దేవయాని వివాహం బాగేపల్లి వద్ద జరిగింది. వైభవంగా జరిగిన ఈ మహెూత్సవానికి పలువురు రాజకీయవేత్తలు


దేవయాని, భాను ప్రకాశ్ రెడ్డి వివాహ మహెూత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి


దేవయాని, భాను ప్రకాశ్ రెడ్డి వివాహ మహెూత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

హాజరయ్యారు. హాజరైన రాజకీయ నాయకులు, తదితరులకి రామ్మోహన్ రెడ్డి ఘనంగా ఆహ్వానం పలికారు. హాజరైన వారందరూ వధూవరులను ఆశీర్వదించారు.

# స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన

**రోళ్ల, డిసెంబర్ 11 :**
మలేరియా సుబ్యూనిట్ ఆఫీసర్ షమీఉల్లా, రోళ్ళ మండలం రత్నగిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్క్రబ్ టైఫస్ వ్యాధి పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షమీవుల్ల మాట్లాడుతూ ఈవ్యాధి చిగ్గర్ మైట్ అనే క్రిమి కాటుద్వారా వ్యాపించే బ్యాక్టీరియా వలన వ్యాపించునని, ఈక్రిమి గడ్డివాములు ,పొలాలు, పొదలు, పశువులపాకలు, వ్యవసాయ క్షేత్రాలలో ఆవాసం ఉండునని, వీటిలో


సమావేశంలో మాట్లాడుతున్న మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షమీవుల్ల


అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పనిచేయు వారికి ఈ వ్యాధిప్రమాదం ఉండునని తెలియజేశారు. కాబట్టి వీటిలో పనిచేయు వారు తగినజాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈవ్యాధి ఒకరి నుంచి ఒకరికి వ్యాపించదని తెలియజేసారు. ఈ వ్యాధిపై గ్రామంలో స్కూల్ లో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ వ్యాధి గురించి ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని, చికిత్స ద్వారా నయం అవుతాయాని తెలియజేశారు. సీ హెచ్ సీ రోళ్ళ ఆరోగ్య కేంద్రం లోనే చికిత్సలు చేస్తారన్నారు.ఈకార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ షమీఉల్లా, సూపర్వైజర్ శ్రీలక్ష్మి ,ఆరోగ్య కార్యకర్తలు పవన్, వెంకటరామిరెడ్డి, ఉపాధ్యాయులు నారాయణప్ప లక్ష్మీపతి మహేశ్ బాబు,ఏ న్ మ్ లు, ఎం ఎల్ హెచ్ పీ లు ఆషా లు పాల్గొన్నారు.

# శుభకార్యంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండమల

**అమరాపురం, డిసెంబర్ 11:**
అమరాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం సీనియర్ నాయకురాలు లక్ష్మి తిప్పేస్వామి, మనముడు నామకరణ మహెూత్సవం కర్ణాటక పావగడ నియోజకవర్గం శ్రీ క్షేత్రం నిడుగల్లు కొండపై ఘనంగా జరిగింది. ముందుగా శ్రీ లక్ష్మి నరసింహ స్వామికి వివిధ రకాల పూజలు అర్చకులు హరీష్ బట్టర్ నిర్వహించారు. అనంతరం నామకరణ మహెూత్సవానికి. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి, మాజీ జెడ్పిటిసి రత్నమ్మ


శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామికి సన్మానం చేస్తున్న దృశ్యం


చిన్నారి నవనీత్ నామకరణ మహెూత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మాజీ జెడ్పిటిసి రత్నమ్మ నరసింహమూర్తి ,మండల కన్వీనర్ కృష్ణమూర్తి

నరసింహమూర్తి,, మండల కన్వీనర్ దేవగానపల్లి కృష్ణమూర్తి, మండల వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షుడు గణేష్, అను స్టూడియో డీలర్ సంఘం ఉపాధ్యక్షుడు హనుమంతు, వలస పంచాయితీ కన్వీనర్ బి, ఎస్, నాగరాజు, దివాకర్ రెడ్డి, విరూప సముద్రం మంజునాథ్, బేగార్లపల్లి రవి,, అశ్వత్థ హాజరై చిన్నారి చిరంజీవి తల్లితండ్రులు నగేష్ శోభ కుమారుడు నవనీత్ ఆశీర్వదించి శుభ వందనాలు తెలిపారు. మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పే స్వామిని పూలమాలలు శాలువాలు తో సన్మానం చేశారు.


వివరాలు వెల్లడిస్తున్న ఎంఇఓ -2 చంద్రశేఖర్ నాయుడు

## పదవ తరగతి విద్యార్థుల పరీక్ష ఫీజు చెల్లించిన ఎమ్మెల్యే రాజు


*29,250 విద్యార్థులకు లబ్ది*
*ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపిన ఎంఇఓ -2 చంద్రశేఖర్ నాయుడు*

**అగళి, డిసెంబర్ 11 :**
పదవ తరగతి విద్యార్థులను విద్యాపరంగా ప్రోత్సహించడానికి మండలంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థులందరికీ ఎమ్మెల్యే ఎంఎస్ రాజు పరీక్ష ఫీజు చెల్లించారు. ఒక్కో విద్యార్థికి 125 రూపాయల చొప్పున మండల వ్యాప్తంగా పదవ తరగతి చదువుతున్న 234 మంది విద్యార్థుల పరీక్ష ఫీజు రూ.29,250 చెల్లించారని ఎంఇఓ -2 చంద్రశేఖర్ నాయుడు గురువారం తెలిపారు. మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల వారిగా ఎమ్మెల్యే ఎం ఎస్ రాజు చెల్లించిన వివరాలిలా వున్నాయి. అగళి ఉన్నత పాఠశాలలో 46మంది విద్యార్థులకు 5750 రూపాయలు, ఇరిగేపల్లి ఉన్నత పాఠశాలలో 23 మంది విద్యార్థులకు 2875 రూపాయలు, ఇనగలూరు ఉన్నత పాఠశాలలోచదువుతున్న 55 మంది విద్యార్థులకు 6875 రూపాయలు, మధూడి ఉన్నత పాఠశాలలో 72 మంది విద్యార్థులకు 9000 రూపాయలు.పి బ్యాడిగెర ఉన్నత పాఠశాలలో 23 మంది విద్యార్థులకు 2875 రూపాయలు,ఆర్ జి పల్లి ఉన్నత పాఠశాలలో 15 మంది విద్యార్థులకు 1875 రూపాయలు,చెల్లించారు అని ఎం ఇ ఓ వివరించారు.ఇదివరకే నియోజకవర్గ స్థాయిలో డీఎస్సీ మొదలగు పోటీ పరీక్షలకు కూడా శిక్షణా కార్యక్రమాలను ప్రోత్సహించారు. విద్యార్థులను భవిష్యత్తులో కూడా విద్య పరంగా ప్రోత్సహించడానికి ఆలోచనలు చేస్తున్నారన్నారు. విద్యార్థులందరూ కష్టపడి పోటీపరీక్షలకు చదివి మంచి ఉన్నత స్థాయికి చేరి, నియోజకవర్గాన్ని ఉన్నత స్థాయిలో ఉంచాలని ఎమ్మెల్యే ఆశిస్తున్నారని తెలిపారు. అన్ని విధాల నియోజకవర్గ విద్యార్థులకు ప్రోత్సాహం అందిస్తున్న ఎమ్మెల్యే ఎమ్మెస్ (డాకు మహా) రాజుకు అగళి మండల విద్యాశాఖ తరపున ఎంఈఓలు ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారుపట్టాభూములు

## భూముల క్రమబద్దీకరణపై 15 నుంచి గ్రామ సభలు

*తహసీల్దార్ లక్ష్మీ నరసింహ..*

**అమరాపురం, డిసెంబర్ 11:**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అమరాపురం మండలంలోని అన్ని రెవెన్యూ గ్రామాలలో చిన్న, సన్నకారు రైతులకు 2024 జూన్ 15 వరకు జరిగిన రిజిస్టర్ కానీ భూమి అగ్రిమెంట్ మీద కొనుగోలు చేసిన డాక్యుమెంట్ క్రమబద్ధీకరణ చేయుటకు ప్రభుత్వం అవకాశం కల్పించిందని అమరాపురం మండల తహసిల్దార్ లక్ష్మీనరసింహ తెలిపారు. మండలంలోని చిన్న కార రైతు అనగా 2.50 ఎకరాముల తరిభూమి లేదా 5 ఎకరాల మెట్ట భూమి కలవారు. సన్నాకార రైతు 1.25 ఎకరాలు తరిభూమి లేదా 2.50 ఎకరాల మెట్ట భూమి కలిగిన రైతులు భూమిలో సాగు చేసుకుంటూ రిజిస్టరు కానీ అగ్రిమెంట్ పత్రాల ద్వారా కొనుగోలు చేసిన వారి డాక్యుమెంట్స్ క్రమబద్ధీకరణ చేయడం కోసం ఈ నెల 15వ తేదీ నుండి 23వ తేదీ వరకుఆయా పంచాయితీ గ్రామాల్లో గ్రామ సభలు ఏర్పాటు చేయడమైనదని ఆయన తెలిపారు. ఈ నెల 15న అమరాపురం తహసిల్దార్ కార్యాలయం లో, 16వ తేదీన హేమావతి గ్రామ సచివాలయం లో 17న హలకూరు సచివాలయం లో, 18న తమ్మడే పల్లి సచివాలయము లో, 19న శివరం సచివాలయములో, 20న వలస సచివాలయములో, 22న నిద్రకట్ట సచివాలయము లో, 23న బసవనపల్లి గ్రామ సచివాలయం వద్ద గ్రామ సభలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇందులో ప్రభుత్వ భూమి, అసైన్మెంట్ భూములకు ఈ ఉత్తర్వులు వర్తించవు అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియం చేసుకోవాలని ఆయన కోరారు.


గ్రామ సభలో పాల్గొన్న రెవిన్యూ అధికారులు రైతులు

## క్రమబద్దీకరణ గడువు పొడిగింపు

*తహసీల్దార్ సుబ్బారావు*

**అగళి, డిసెంబర్ 11 :**
ప్రభుత్వం రెవిన్యూ శాఖ జీవో ఎమ్మెస్ నంబర్ 467 జారి చేయడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలో 2024 డిసెంబర్ నెల లోపు అంత కంటే పూర్వం సదాబైనమాల ( అగ్రిమెంట్ తరహాలో తెల్లకాగితంలో) భూములు రాయించుకున్న వాటికి శాశ్వతంగా యజమాని పేరు మీద పట్టాదారు పాసుపుస్తకం మంజూరు చేయడానికి ప్రభుత్వం నుంచి అనుమతి వచ్చినట్లు తహసీల్దార్ సుబ్బారావు తెలిపారు.ఏపీ రైట్స్ ఇన్ ల్యాండ్ పట్టాదారు పసుపుస్తకం రూల్స్ 1989లోని రూల్ 22(2), యాక్ట్ 1971లోని సెక్షన్ 5 ప్రకారం నమోదు కాని ( అన్ రిజిస్టర్డ్ సేల్ డీడ్స్) నియమితీకరణ కోసం ఆలాంటి రైతులు ఎవరైన ఉంటే 2027 డిసెంబర్ 31లోపు స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని చిన్న సన్నకారు రైతులు రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అందులో భాగంగానే రావుడి పంచాయతీ రెవెన్యూ గ్రామం ఆలూడి లో గురువారం తహసీల్దార్ రైతులతో గ్రామ సభను ఏర్పాటు చేశారు. సదరు ఉత్తర్వులు గ్రామీణ ప్రాంతంలోని పట్టా భూములకు మాత్రమే వర్తిస్తాయని ప్రభుత్వ భూములు అసైన్మెంట్ భూములకు ఈ ఉత్తర్వులు వర్తించవని అన్నారు.ఈ కార్యక్రమం లో మండల తహసిల్దార్ సుబ్బారావు,ఆర్ ఐ చంద్రశేఖర రావు, వీఆర్వో నరసింహమూర్తి, తదితర రెవెన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వాజపేయి , మోదీ సుపరిపాలన ఆదర్శం

*అటల్ బిమోదీ సుపరిపాలన యాత్ర..*
*పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి..*

**ధర్మవరం, డిసెంబర్ 11:**
అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో భాగంగా బిజెపి రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన అటల్ మోదీ సుపరిపాలన యాత్ర సందర్భంగా ధర్మవరం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదురుగా అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌తో పాటు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీమతి పల్లె సింధూర రెడ్డి గారితో పాటు సహచర ఎమ్మెల్యేలు ఎంఎస్ రాజు, బిజెపి అధ్యక్షులు మాధవ్ తోపాటు జిల్లా బిజేపీ అధ్యక్షుడు శేఖర్ ,టీడీపీ జిల్లా అధ్యక్షుడు అంజనప్ప ,ఇతర బిజెపి ,టీడీపీ ,జన సేన నాయకులు హాజరయ్యారు. అనంతరం జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సమావేశంలో పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ, ....బిహారీ వాజపేయి నాయకత్వంలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని అన్నారు. నాటి ప్రధాని అటల్ బిహారీ వాజపేయి పాలన ప్రస్తుత ప్రధాని నరేంద్ర మోదీ పాలన దేశంలో సుపరిపాలన సాగుతోందని కొనియాడారు.అటల్ బిహారీ వాజపేయి విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు.భారత్ శక్తి సామర్థ్యాలు ప్రపంచానికి చాటి చెప్పిన వ్యక్తి అటల్ బిహారీ వాజపేయి అయితే నేడు దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో అమలు అవుతున్న సుపరిపాలనపై అన్ని దేశాల చూపు భారత్ వైపే దృష్టి సాధిస్తున్నాయని అన్నారు.



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఏఐఎస్ఎఫ్ నాయకులు

# అధికారుల నిర్లక్ష్యం వల్లే బాలుడికి గాయాలు

**వంట ఏజెన్సీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి..**
**ఏఐఎస్ఎఫ్ నాయకులు ..**

**కోసిగి, డిసెంబర్ 11 :**
అధికారుల నిర్లక్ష్యం వల్లే సాంబారులో పడి బాలుడికి గాయాలయ్యాయని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు ఆరోపించారు. ఈ సంఘటనకు బాధ్యులైన వంట ఏజెన్సీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని కోరారు. కోసిగి మండలం దిద్ది గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల,వంట నిర్వాహకులు నిర్లక్ష్యం కారణంగా ఓ బాలుడు సాంబార్ లో పడి గాయాలపాలైన విషయం పాఠకులకు విదితమే.విషయం తెలుసుకున్న ఏఐఎస్ఎఫ్ విద్యార్థి సంఘం నాయకులు గురువారం పాఠశాలను సందర్శించి జరిగిన సంఘటనపై ప్రధానోపాధ్యాయులు, అయ్యస్వామి,హనుమంత్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు ఉపాధ్యాయులు మాట్లాడుతూ బాలుడు పాఠశాలకు సంబంధించిన బాలుడు కాదని, మధ్యాహ్న భోజనం చేస్తున్న కార్మికురాలు మనుమడు అని వంట కార్మికులకు పిల్లలను వంటలు చేసే దగ్గరికి తీసుకోరావద్దు అని అనేకసార్లు తెలిపిన వారు పట్టించుకోకపోవడంతోనే ఈ సంఘటన జరిగిందని వారు తెలిపారన్నారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు ఈరేష్ మాట్లాడుతూ పాఠశాలల వంట ఏజెన్సీ,నిర్వాహకులను తొలగించాలని ఆయన,అన్నారు అలాగే కోసిగి మండలం వ్యాప్తంగా 48 ప్రభుత్వ పాఠశాలలలో మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు వంటలు చేస్తున్నారని ప్రతి పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు వంట నిర్వాహకులకు పిల్లలను దగ్గర పెట్టుకుని వంటలు చెయ్యొద్దండని అని చెప్పినా కూడా వంట నిర్వాహకులు వినడం లేదని అలాంటి వారిపై చర్యలు తీసుకోకుండా ప్రభుత్వ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారన్నారు, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు ఏ పాఠశాలలో తలెత్తకుండా అధికారులు చొరవ చూపాలని వారు డిమాండ్ చేశారు లేనిపక్షంలో అధికారుల తీరు నిరసిస్తూ ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు ఈరన్న రవి,మను, ఉపాధ్యాయులు, నారాయణ,పాఠశాల చైర్మన్,జయ్యన్న తదితరులు ఉన్నారు.

# దళితుల సమస్యల పరిష్కారం బి.వి కుటుంబంతోనే సాధ్యం

**టీడీపీ పట్టణ కోశాధికారి శ్రీ విజయలక్ష్మి..**



**ఎమ్మిగనూరు, డిసెంబర్ 11 :**
దళితుల సమస్యలపై పోరాడాలన్నా, వాటిని పరిష్కరించాలన్నా అది కేవలం ఎమ్మెల్యే బి.వి జయ నాగేశ్వర్ రెడ్డితోనే సాధ్యమని తెలుగుదేశం పార్టీ పట్టణ కోశాధికారి విజయలక్ష్మి స్పష్టం చేశారు. స్థానిక టీడీపీ కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి దళితుల సంక్షేమం పట్ల చూపిస్తున్న చిత్తశుద్ధిని కొనియాడారు. గత వైసీపి ప్రభుత్వ హయాంలో మున్సిపల్ కార్మికులు చనిపోతే వారి కుటుంబ సభ్యులకు కారుణ్య నియామకాలు ఇవ్వడంలో అప్పటి పాలకులు ఘోరంగా విఫలమయ్యారని ఆమె విమర్శించారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఎమ్మెల్యే జయనాగేశ్వర్ రెడ్డి ఈ సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు. ఆయన స్వయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లి, చర్చించి, దాదాపు 13 మంది చనిపోయిన మున్సిపల్ కార్మికుల కుటుంబ సభ్యులకు ఉద్యోగాలు ఇప్పించారని గుర్తు చేశారు. ఒకేసారి ఇంతమందికి కారుణ్య నియామకాలు జరగడం ఎమ్మిగనూరు చరిత్రలోనే నిలిచిపోయే అంశమని ఆమె హర్షం వ్యక్తం చేశారు. దళితులకు, పేదలకు అండగా ఉండే ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ మాత్రమేనని ఆమె ఉద్ఘాటించారు. తనలాంటి దళిత మహిళకు పట్టణ కోశాధికారిగా అవకాశం కల్పించినందుకు ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డికు, సీఎం చంద్రబాబు నాయుడుకి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఆప్కాస్ ఛైర్మన్‌గా బీఎస్ నవీన్ కుమార్ ఎన్నికపై హర్షం

**చిన్నతుంబళం గ్రామంలో సంబరాలు**

**పెద్దకడబూరు, డిసెంబర్ 11 :**
ఆంధ్రప్రదేశ్ ఆప్కాస్ ఛైర్మన్ గా కర్నూలుకు చెందిన బీఎస్ నవీన్ కుమార్ ఎన్నికయ్యారు. దీంతో పెద్దకడబూరు మండల పరిధిలోని చిన్నతుంబళం గ్రామంలో ఆప్కాస్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద వీరేష్ ఆధ్వర్యంలో గురువారం సంబరాలు జరుపుకున్నారు. ఆప్కాస్ ఛైర్మన్ గా బీఎస్ నవీన్ కుమార్ ఎన్నిక కావడంపై హర్షం వ్యక్తం చేస్తూ కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. అనంతరం ఆప్కాస్ గ్రామ కమిటీ మాజీ సభ్యులు బాపురం హనుమంతు, మాధవ్, చిన్న వీరేష్, కాడం మల్లయ్య, రమేష్ లను ఆప్కాస్ జిల్లా ఉపాధ్యక్షులు పెద్ద వీరేష్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పెద్ద మాట్లాడుతూ ఏపీ ఆప్కాస్ ఛైర్మన్ గా బీఎస్ నవీన్ కుమార్ ఎన్నిక కావడం హర్షనీయమన్నారు. మత్స్య శాఖ అభివృద్ధికి బీఎస్ నవీన్ కుమార్ కృషి చేస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఈరన్న, రాజు, విరుపాక్షి, వెంకటేష్, వాసు, పెద్ద ఉసేని తదితరులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకుంటున్న దృశ్యం



మత్స్య సహకార సంఘం గ్రామ మాజీ నాయకులను సన్మానిస్తున్న దృశ్యం

# ఎల్లెల్సీలో దూకి వృద్ధురాలి ఆత్మహత్యాయత్నం

**పెద్దకడబూరు, డిసెంబర్ 11 :**
పెద్దకడబూరు మండల పరిధిలోని దొడ్డిమేకల గ్రామానికి తెలుగు లక్ష్మి గురువారం జీవితం మీద విరక్తి చెంది పెద్దకడబూరు గ్రామ శివారుల్లోని ఎల్లెల్సీలో దూకి ఆత్మహత్యాయత్నానికి పాల్పడారు. ఎల్లెల్సీలో దూకి నీళ్లలో కొట్టుకుపోతుండగా అక్కడే ఉన్న చిన్నకడబూరు గ్రామానికి చెందిన దశరథ రామిరెడ్డి, కలుగొట్ల భీమ్ రెడ్డి తెలుగు లక్ష్మిని ఎల్లెల్సీ నుంచి బయటకు తీసి ప్రాణాలను కాపాడి పోలీసులకు సమాచారం అందించారు. వృద్ధురాలు తెలుగు లక్ష్మిని పోలీసు స్టేషన్ కు తీసుకెళ్లారు. ఎస్సై నిరంజన్ రెడ్డి బాధితురాలి కొడుకు, కోడలును పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చి వృద్ధరాలిని అప్పగించారు.



ఎల్లెల్సీ నుంచి బయటకు తీసిన వృద్ధురాలు తెలుగు లక్ష్మి
కౌన్సిలింగ్ ఇచ్చి తెలుగు లక్ష్మిని కొడుకుకు అప్పగిస్తున్న ఎస్సై నిరంజన్ రెడ్డి



గంగులపాడులో గ్రామ సచివాలయ భవన నిర్మాణానికి భూమిపూజ చేస్తున్న దృశ్యం. కొబ్బరికాయ కొడుతున్న గ్రామ సర్పంచ్ చంద్రకళ.
గంగులపాడు గ్రామ సమావేశంలో మాట్లాడుతున్న టీడీపీ ఇన్‌చార్జ్ రాఘవేంద్ర రెడ్డి

# కూటమి ప్రభుత్వానికి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లు

**మంత్రాలయం టీడీపీ ఇన్‌చార్జ్ రాఘవేంద్ర రెడ్డి..**

**పెద్దకడబూరు, డిసెంబర్ 11 :**
సంక్షేమం, అభివృద్ధి కూటమి ప్రభుత్వానికి రెండు కళ్లలాంటివని మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి స్పష్టం చేశారు. గురువారం పెద్దకడబూరు మండల పరిధిలోని గంగులపాడు గ్రామంలో ఏపీ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ బాబురావు, బాపులదొడ్డి గ్రామంలో టీడీపీ నాయకులు నర్సిరెడ్డి ఆధ్వర్యంలో గ్రామ సచివాలయాల నూతన భవన నిర్మాణాలకు మంత్రాలయం టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు చంద్రకళ, చిన్న మహదేవ, టీడీపీ సీనియర్ నాయకులు గవిగట్టు ఈరన్న, మండల ప్రత్యేక అధికారి పక్కీరప్ప, ఎంపీడీవో ప్రభావతి దేవి, పంచాయతీ రాజ్ డీఈ రంగస్వామి కొబ్బరికాయలు కొట్టి భూమిపూజ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి, టీడీపీ రైతు విభాగం రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంతరెడ్డి మాట్లాడుతూ గత వైసీపీ హయాంలో ఇక్కడి గ్రామాల ప్రజలు పక్క గ్రామ సచివాలయాలకు వెళ్లి తమ పనులను చేసుకొనే దుస్థితి ఉండేదన్నారు. అయితే ముఖ్యమంత్రి చంద్రబాబు గంగులపాడు, బాపులదొడ్డి గ్రామాల గ్రామ సచివాలయాల నూతన భవన నిర్మాణాలకు రూ. 32 లక్షల చొప్పున నిధులను విడుదల చేశారని తెలిపారు. గ్రామాల అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని వెల్లడించారు. అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలను అందిస్తామని హామీ ఇచ్చారు. ఆదోని ప్రధాన రహదారి బైచిగేరి అడ్డ రోడ్డు నుంచి పెద్దకడబూరు వరకు బీటీ రోడ్డు నిర్మించేందుకు రూ. 6 కోట్ల నిధులు మంజూరయ్యాయని, త్వరలో పనులు మొదలు పెడతామని స్పష్టం చేశారు.

### గుక్కెడు మంచినీళ్లు పోసి దాహార్తి తీర్చండి..

బాపులదొడ్డి గ్రామ ప్రజలకు గుక్కెడు మంచినీళ్ళు పోసి దాహార్తిని తీర్చాలని గ్రామస్తులు టీడీపీ ఇన్ చార్జ్ రాఘవేంద్ర రెడ్డి వద్ద వాపోయారు. స్పందించిన రాఘవేంద్ర రెడ్డి త్వరలో తాగునీటి సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నియోజకవర్గ కన్వీనర్ విష్ణువర్ధన్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు గవిగట్టు మల్లికార్జున, టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి మొట్రు రామాంజనేయులు, టీడీపీ మండల ఆర్గనైజింగ్ సెక్రటరీలు ముక్కన్న, మునెప్ప, టీడీపీ మండల కార్యదర్శి పూజారి ఈరన్న, సొసైటీల చైర్మన్లు కందనాతి నరసప్ప, మీ సేవ ఆంజనేయులు, బీసీ సాధికార రాష్ట్ర కమిటీ సభ్యులు మల్లికార్జున, టీడీపీ నాయకులు తలారి అంజీ, గంగులపాడు జీకే రాఘవేంద్ర రావు, హనుమేశప్ప, సోమన్న, శివ, బాపులదొడ్డి నాగరాజు, కేశవ, హరిశ్చంద్ర, శ్రీరాములు, నాగేంద్ర, నాగిరెడ్డి, మల్లికార్జున, ఈరన్న, నరసింహులు, హనుమంతు, హులికన్వి సత్యన్న, ఓబులేష్, వీరేష్ గౌడ్, నరసింహులు, సత్యన్న గౌడ్, సొంటెన్న, జనార్ధన్, రామలింగ, దుమ్మల శివ, బోయ యంకన్న, వెంకటరెడ్డి, రాముడు, బీపీ ఈరన్న, రాజశేఖర్, నాగేంద్ర, శంకర్, బొగ్గుల నరసన్న, ఆశన్న, ఆదాం, ఇమ్మానుయేలు, ఈఓఆర్డీ జయరాముడు, ఏఈ మల్లయ్య, ఏపీఓ చంద్రశేఖర్, ఏపీఎం శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.



బాపులదొడ్డిలో తాగునీటి సమస్యను దటీడీపీ ఇన్‌చార్జ్‌కి తెలుపుతున్న ప్రజలు



బాపులదొడ్డిలో కొబ్బరికాయ కొడుతున్న టీడీపీ ఇన్‌చార్జ్ రాఘవేంద్ర రెడ్డి.బాపులదొడ్డిలో గ్రామ సచివాలయ భవన నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న దృశ్యం.
బాపులదొడ్డిలో మాట్లాడుతున్న టీడీపీ నేత నరవ రమాకాంతరెడ్డి

# ప్రజాస్వామ్య వాదులందరూ ఉద్యమానికి అండగా ఉండాలి

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 11 :**
మంత్రాలయం నియోజకవర్గంలో ఉన్నవిద్యార్థి, యువజన, ప్రజా సంఘ నాయకులు, ఉపాధ్యాయ,ప్రైవేటు అసోసియేషన్ అందర్నీ ఉద్యమాలకు అండగా ఉండాలని ఆదోని జిల్లా సాధన జేఏసీ మంత్రాలయం కన్వీనర్ రామతీర్థం, అమ్రేష్ కోరారు. ఆదోని జిల్లా సాధనకై రేపటినుండి జరగబోయే రిలే నిరాహార దీక్షలకు సంఘీభావంగా అన్ని ప్రజా సంఘాలు ప్రజాస్వామ్యవాదులు అండగా ఉండాలని ి జేఏసీ కన్వీనర్ రామతీర్థం, అమరేష్ ఆహ్వాన పత్రికలు అందజేశారు. ఈ సందర్భంగా అమ్రేష్ మాట్లాడుతూ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, దళిత సంఘాలు నూటికి నూరు శాతం ప్రజలు ప్రతి ఒక్కరు ఆదోని జిల్లాని కోరుకుంటున్నారని ప్రజా మద్దతు జేఏసీకి ఉంటుందని ప్రజలు తెలపడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్రజా మద్దతుతో ఆదోని జిల్లా సాధించేంతవరకు ప్రతి ఒక్కరూ ఉద్యమాలతో ముందుకు రావాలని అన్నారు, దళిత సీనియర్ నాయకులు యోబు, కయ్యోను, సుందర్ రాజు, దేవదాసు, సుగురు రాజేష్, రిటైర్డ్ ఎంఈఓ ఈరన్న గారికి, ప్రైవేట్ లెక్చరర్ అసోసియేషన్ ఈరన్న, రామకృష్ణ, ప్రభాకర్ హ్యూమన్ రైట్స్ ఫోరం శ్రీనివాసులకు మంత్రాలయం ఎంఈఓ రాఘన్న గారికి వీఆర్వో అసోసియేషన్ భీమయ్య, ఆనందు ఏపీటీఎఫ్ టీచర్స్ రామ్మోహన్, చంద్రశేఖర్ బీసీ సంఘ నాయకులు వీరేష్, సుగురు శ్రీనివాసులు, భీమేష్, శ్రీనివాసులు, చిలకలడోన శివరాముడు, విజయుడు, చిలకలడోన రంగన్న, నెపోలియన్, దేవపుత్ర తరపున ఆ గ్రామ దళితులకు, ఆటో యూనియన్ అసోసియేషన్ యేసు మరియు రాజులకు చిలకలదోన బీసీ సంఘ నాయకులు శివరాముడు, విజయుడు సర్పంచ్ హనుమప్పకు వివిధ సంఘ నాయకులు కోరారు.



కరపత్రాలు అందిస్తున్న ఆదోని జిల్లా సాధన జేఏసీ మంత్రాలయం కన్వీనర్ రామతీర్థం, అమ్రేష్



కరపత్రాలు అందిస్తున్న ఆదోని జిల్లా సాధన జేఏసీ మంత్రాలయం కన్వీనర్ రామతీర్థం, అమ్రేష్

# యువత మేలుకో చెడు వ్యసనాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో ..

**ఏఐవైఎఫ్ కరపత్రాలు ఆవిష్కరణ..**

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 11 :**
డ్రగ్స్ మత్తు పదార్థాల పైన అవగాహన కల్పించేందుకు ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో ముద్రించిన యువత మేలుకో చెడు వ్యసనాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో వాల్ పోస్టర్లను ఎమ్మిగనూరు డీఎస్పీ ఎం.ఎన్. భార్గవి గురువారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కె శ్రీనివాసులు.సహాయ కార్యదర్శి పీ రాజీవ్, నాయకులు చిన్న సంతోష్, వెంకట్, విష్ణు, వాలి పాల్గొన్నారు.



పోస్టర్లు విడుదల చేస్తున్న నాయకులు

# తమిళనాడులో దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హెూదా పట్ల హర్షం

**జై భీమ్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య ..**

**ఎమ్మిగనూరు, డిసెంబర్ 11 :**
తమిళనాడులో దళిత క్రిస్టియన్లకు ఎస్సీ హెూదా పట్ల జై భీమ్ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు చిక్కం జానయ్య మాదిగ హర్షం వ్యక్తం చేశారు. దళిత క్రిస్టియన్‌లకు ఎస్సీ హెూదా కల్పించిన తమిళనాడు సీఎం స్టాలిన్‌కి ధన్యవాదాలు తెలిపారు. మిగతా రాష్ట్రాల్లో కూడా ఈ విధంగానే అమలు చేయాలని ఆయన కోరారు.



# రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలి

**రైతు సంఘం ధర్నా**

**పెద్దకడబూరు, డిసెంబర్ 11 :**
రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలంటూ గురువారం పెద్దకడబూరులోని మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట రైతు సంఘం ఆధ్వర్యంలో గురువారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్ యాదవ్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు మబ్బు ఆంజనేయ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేక రైతులు తీవ్రంగా నష్టపోయారన్నారు. కనీసం పెట్టిన పెట్టుబడులు కూడా చేతికి రాక రైతులు అప్పుల ఊబిలో కూరుకుపోయారన్నారు. గిట్టుబాటు ధర కల్పించడంలో కూటమి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. అన్నదాత సుఖీభవ పథకం కింద ఏటా 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం కేవలం 5వేలు మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం స్పందించి రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ గీతా ప్రియదర్శినికి అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు షేక్, ఇస్మాయిల్, దస్తగిరి, ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు షేక్ హుస్సేన్, ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి షేక్షావలి, అల్లాబకాష్, హనుమంతు, ఆంజనేయ, ఎల్లప్ప, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.




తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహిస్తున్న దృశ్యం




మాట్లాడుతున్న సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు భాస్కర్

# అంతర్ రాష్ట్ర ముఠా సభ్యుల అరెస్టు

**పుట్టపర్తి, డిసెంబర్ 11:**
శ్రీ సత్య సాయి జిల్లాలోని హిందూపురం ప్రాంతంతో పాటు జిల్లాలోనే పలు ప్రాంతాలలో ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న ఐదుగురు అంతర్రాష్ట్ర ముఠా సభ్యులను అరెస్టు చేయడంతో తోపాటు, వారి నుండి, 40 లక్షలు విలువ చేసే, 309.13, గ్రాముల బంగారు ఆభరణాలతో పాటు, 3010 గ్రాముల వెండి ఆభరణాలు మూడు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు శ్రీ సత్యసాయి జిల్లా ఎస్పీ ఎస్ సతీష్ కుమార్ వెల్లడించారు. బుధవారం హిందూపురం అప్ గ్రేడ్ పోలీస్ స్టేషన్లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో డీఎస్పీ కేవీ మహేష్, సిఐ ఆంజనేయులతో కలిసి ఎస్పీ కేసు వివరాలు తెలియజేశారు.



ముద్దనూరు ఎంపీపీగా ఎన్నికైన వెన్నపూస పుష్పలతకు నియామకపత్రం అందిస్తున్న దృశ్యం

## ముద్దనూరు ఎంపీపీగా వెన్నపూస పుష్పలత ఎన్నిక

**ముద్దనూరు, డిసెంబర్ 11:**
ముద్దనూరు ఎంపీపీగా వెన్నపూస పుష్పలత ఎన్నికయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా గురువారం జరిగిన ఉప ఎన్నికల్లో భాగంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల అధ్యక్షురాలిగా వైఎస్ఆర్సిపికి చెందిన కొర్రపాడు ఎంపీటీసీ వెన్నపూస పుష్పలత ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఎన్నికల అధికారి, ఎంపీడీవో రాధాకృష్ణ వేణి ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

### మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి



**దువ్వూరు, డిసెంబర్ 11 :**
దువ్వూరు మండల ప్రజా పరిషత్ సభా భవనం నందు మండల సాధారణ సర్వసభ్య సమావేశం మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు కానాల జయ చంద్రారెడ్డి ఆధ్వర్యంలో నేడు ఉదయం 11:00కు నిర్వహిస్తున్నట్లు మండల అభివృద్ధి అధికారి సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సమావేశానికి జడ్పిటిసి, ఎంపీటీసీలు, సర్పంచులు, మండలంలోని సంబంధిత అధికారులు తప్పకుండా హాజరు కావాలని తెలియజేశారు. అలాగే మండలంలోని అన్ని శాఖల అధికారులు ఆ య శాఖలకు సంబంధించిన ప్రగతి నివేదికల పూర్తి సమాచారంతో సమావేశానికి కచ్చితంగా హాజరుకావాలని



పూజలో పాల్గొన్న భక్తులు, నేతలు

## ఘనంగా అయ్యప్ప స్వామి పూజ

### ఎమ్మెల్సీ కంచర శ్రీకాంత్

**రామకుప్పం,డిసెంబర్ 11:**
ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం అయ్యప్ప స్వామి పూజలో పాల్గొన్నారు. గురువారం మండలంలోని నక్కబాలేపల్లి గ్రామ సమీపంలో టిడిపి మాజీ మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి స్వగృహం వద్ద పడిపూజ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కూటమి నేతలు, అయ్యప్ప స్వామి భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు తీసుకున్నారు. ఆనంద రెడ్డి కుటుంబీకులు అన్నదాన వసతి ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నేతలు మునస్వామి, నారాయణ చారి, కృష్ణా నాయక్, విశ్వనాథ్, రఫీ,నందా రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి,బాలు, అల్లిశీన, సుబ్రి,మంజునాథ్ రెడ్డి, మురళీమోహన్, అలివేలమ్మ, పద్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# వీఆర్ఏలకు పే స్కేల్ ఇవ్వాలి

### వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్లిపోగు నాగేశం ..

**అట్లూరు, డిసెంబర్ 11:**
రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ రెవెన్యూ సహాయకులు (వీఆర్ఏ) లకు సుప్రీంకోర్టు ఆదేశాలు ప్రకారం శ్రమకు తగ్గ వేతనం ప్రభుత్వం వెంటనే ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) రాష్ట్ర వైస్ చైర్మన్ నల్లిపోగు నాగేశం డిమాండ్ చేశారు. విఆర్ఏ లో సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 16న విజయవాడ నగరం మంగళగిరి లోని సి సి ఎల్ ఏ. చీఫ్ కమిషర్ ప్రధాన కార్యాలయం ఎదుట రాష్ట్రంలోని సుమారు 20.000 మంది వీఆర్ఏలు పెద్ద ఎత్తున మహాధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అట్లూరు తహాశీల్దార్ కార్యాలయం ఆవరణంలో వీఆర్ఏ వెల్ఫేర్ %డ%సర్వీస్ అసోసియేషన్ మండల కార్యదర్శి పి. రామమోహన్ అధ్యక్షతన వీఆర్ఏలతో సమావేశం నిర్వహించారు... అనంతరం కరపత్రాలు విడుదల చేశారు...ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీఆర్ఏలు ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా బ్రిటిష్ కాలం వ్యవస్థనుండి నేటి వరకు కూడా రెవెన్యూ శాఖలో పనిచేస్తున్నారని తెలిపారు దాదాపు 54 శాఖలకు సంబంధించి ప్రభుత్వవిధులను ఫుల్ టైం నిర్వహిస్తున్నారని వేతనం మాత్రం తాత్కాలిక వేతనం ఇస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణ రాష్ట్ర తరహాలో ఏపీలో కూడా వీఆర్ఏలకు పే స్కేల్ అమలు చేయాలని డిమాండ్ చేశారు... అర్హులైన వీఆర్ఏ లకు వీఆర్ఓ. అటెండర్ వాచ్ మెన్. డ్రైవర్. చైన్ మెన్. ప్రమోషన్ లు ఇవ్వాలని ప్రస్తుతం ఉన్న కోటాను 30% నుండి 70% వరకు పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. నామినీలుగా పనిచేస్తున్న వీఆర్ఏలను వెంటనే రెగ్యులర్ చేయాలని ఆయన ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం కొలువుదీరినప్పటి నుంచి రాష్ట్ర ముఖ్యమంత్రిని




ఆందోళన చేస్తున్న వీఆర్ఏ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ నల్లిపోగు నాగేశం

మొదలుకొని అధిక శాతం రాష్ట్ర మంత్రులకు , రాష్ట్రస్థాయి అధికారులకు, ఎమ్మెల్యేలకు వివిధ రూపాల్లో తమ సమస్యలను తెలియజేశామని అయినప్పటికీ కూడా వీఆర్ఏల సమస్యల పైన స్పందించలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. 8 సం,, 8 రూపాయలు కూడా జీవితంలో పెంపుదల లేదని కేవలం ?10.500 రూపాయలు వేతనం తో కుటుంబ పోషణ ఎలా సాధ్యమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వం దృష్టికి తమ సమస్యలను తీసుకెళ్లే విధంగా రాష్ట్రంలో ఉన్న ప్రతి వీఆర్ఏ 16వ తేదీ మంగళగిరి లోని సీసీఎల్ఏ ఆఫీసు ఎదుట జరిగే మహా ధర్నాకు అధిక సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు... ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు బత్తెన బాల నరసింహులు. మాడపూరు పుల్లయ్య. ఓబయ్య. షేక్ బాషా సాకే వెంకటేష్. మల్లికార్జున. గురవయ్య. అరుణావతి. లక్ష్మీదేవి.తదితరులు పాల్గొన్నారు,

# ప్రమాద బాధితులకు పరామర్శ

### డీసీసీబీ చైర్మన్ మంచూరు ..

**బద్వేల్ , డిసెంబర్ 11:**
బీకోడూరు మండలం మునెల్లి పంచాయతీ రాజుపాలెం గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ ఓబుల్ రెడ్డి రమణారెడ్డి సోదరుడు వెంకట రమణ రెడ్డి ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి ప్రస్తుతం కడప నగరం శ్రీకర ప్రైవేట్ వైద్యశాల లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి ఆసుపత్రి కి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితి గురించి డాక్టర్లతో మాట్లాడి



వెంకట రమణ రెడ్డిని పరామర్శిస్తున్న డీసీసీబీ చైర్మన్ మంచూరు



చిన్నక్కను పరామర్శిస్తున్న డీసీసీబీ చైర్మన్ మంచూరు

త్వరగా కోలుకోవాలన్నారు .అలాగే బద్వేల్ మున్సిపాలిటీ 19 వ వార్డు కు చెందిన ఆదూరి సాంబశివరెడ్డి తల్లి చిన్నక్క ఇంట్లో జారిపడి కాలు విరిగి ప్రస్తుతం కడపలో మోహన్ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకొని ఆసుపత్రి కి వెళ్లి పరామర్శించి ప్రస్తుతం ఆరోగ్య పరిస్థితుల గురించి డాక్టర్ల ను అడిగి తెలుసుకుని త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సూర్య నారాయణ రెడ్డి వెంట అట్లూరు మండల క్రియాశీల టిడిపినాయకులు అరవ శ్రీనివాసులురెడ్డి, మండల నాయకులు పోతిరెడ్డి రెడ్డయ్య,ఉప్పత్తి శంకర్ రెడ్డి ,మలి రెడ్డి నవీన్ రెడ్డి, తదితర కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామ కమిటీలతో పార్టీ బలోపేతం

**అట్లూరు, డిసెంబర్ 11:**
మాజీ ముఖ్యమంత్రి, పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ స్థాయి కమిటీల ఏర్పాటు సమావేశాన్ని అట్లూరు మండల పార్టీ అధ్యక్షులు ముడమాల ప్రభాకర్ రెడ్డి, సింగన .ఓబులరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. అవసరమైన కమిటీలు గ్రామస్థాయి నుంచే బలోపేతం చేయాలనే దృష్టితో పార్టీ అధ్యక్షుడు వై.ఎస్. జగన్మోహనరెడ్డి నిర్ణయం తీసుకున్నారని నాయకులు ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాష్ట్రంలో కమిటీ నిర్మాణ ప్రక్రియను తొలిసారిగా కడప పార్లమెంట్ పరిధిలోని బద్వేలు నియోజకవర్గంలో ప్రారంభించడం గర్వకారణమని తెలిపారు. ఏర్పాటు చేసే కమిటీలు రాష్ట్రానికి ఆదర్శంగా నిలవాలని ఆశిస్తూ, ఈ నెల 15వ తేదీలోపు అన్ని కమిటీలను ప్రకటించాలని ఆదేశించిన విషయాన్ని గుర్తుచేశారు. ప్రతి గ్రామంలో పార్టీ అభిమానులు, చురుకైన కార్యకర్తలను గుర్తించి కమిటీల్లో చేర్చాలని సూచించారు. ఈ కమిటీల వివరాలు నేరుగా జగనన్న డాష్‌బోర్డ్‌కు లింక్ అవుతాయని, సంక్రాంతికల్లా పార్టీ గుర్తింపు కార్డులు జారీ చేయనున్నట్లు వెల్లడించారు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బంది వచ్చినా పార్టీ అండగా ఉంటుందని ధైర్యం ఇచ్చారు. తిరిగి జగనన్నను ముఖ్యమంత్రిగా చేసే వరకు కార్యకర్తలు అవిశ్రాంతంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. జగనన్న 2.0లో కార్యకర్తలే పరిపాలనలో



మాట్లాడుతున్న నాయకులు

కేంద్రబిందువుగా ఉంటారని, రాబోయేది జగనన్న ప్రభుత్వమే అని నమ్మకంగా చెప్పారు. మరోవైపు 18 నెలల కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేసి ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని విమర్శించారు. పేదల పక్షాన పోరాటాలకు సిద్ధంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బోడపాడు రామసుబ్బారెడ్డి, బోవిల్ల సూరారెడ్డి, పెంచల్ రెడ్డి, మాజీ డీలర్ కృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ రోషిణి

## 104 ద్వారా ప్రజలకు మెరుగైన వైద్యం

### డాక్టర్ షేక్ రోషిణి..

**దువ్వూరు, డిసెంబర్ 11:**
మండలంలోని చిన్నసింగనపల్లె గ్రామములో 104 వాహనం ద్వారా ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డాక్టర్ షేక్ రోషిణి గ్రామాని కి విచ్చేసి ఫ్యామిలీ కాన్సెప్ట్ విధానాన్ని పరిశీలిస్తూ ఈ ఫ్యామిలీ కాన్సెప్ట్ విధానం ద్వారా దాదాపు 14 రకాల పరీక్షలు 65 రకాల మం దులను ప్రజలకు అందించడం జరుగుతుందని ప్రభుత్వం అందించే అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.గ్రామీణ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా సంచార చికిత్స కార్యక్రమం ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. కార్యక్రమంలో పిహెచ్ఎన్ శాంతకుమారి,సిహెచ్ ఓ చొక్కం హరిచందన, ఏఎన్ చంద్రకళ,104 డీఈవో రామచంద్రారెడ్డి, ఆశాకార్యకర్తలు గ్రామస్తులు గర్భవతులు, బాలింతలు పాల్గొన్నారు.




మాట్లాడుతున్న డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని వీరణాల, శివకుమార్

## నిరుద్యోగ భృతి సాధనకై ఉద్యమిస్తాం

### డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని వీరణాల, శివకుమార్..

**బద్వేల్, డిసెంబర్ 11:**
రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికలలో నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి 3000 ఇస్తామని హామీ ఇచ్చారని కానీ ఇంత వరకు ఆ హామీల అమలుకు ఎప్పుడు అమలు చేస్తారు అని %ణ్ఖీ×% జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ముడియం చిన్ని వీరనాల శివకుమార్ లు తెలిపారు.గురువారం నాడు కడప జిల్లా కార్యాలయం నందు విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో ఎంప్లాయిమెంట్ కార్యాలయంలో అధికారికంగా నమోదు చేసుకున్న నిరుద్యోగుల సంఖ్య 46,371 మంది ఉన్నారని అనధికారికంగా లక్షకు పైగా జిల్లాలో నిరుద్యోగులు ఉద్యోగాల కోసం ఎదురుచూస్తూ ఉన్నారన్నారు. ఇలా రాష్ట్రంలో లక్షలాది మంది నిరుద్యోగులు ఉద్యోగ ఉపాధి అవకాశాల కోసం కోచింగ్ సెంటర్లలో శిక్షణ తీసుకుంటూ వేల రూపాయలు ఖర్చు చేసుకుంటున్నారు అన్నారు.ఎన్నికల లో కూటమి ప్రభుత్వం నిరుద్యోగ యువతకు అనేక హామీలు ఇచ్చి అధికారం లోకి వచ్చారని కానీ ప్రభుత్వం ఏర్పడి ఏడాదిన్నర దాటిన ఇంత వరకు అమలు కాలేదు అన్నారు.అందులో ముఖ్యంగా నిరుద్యోగ యువతకు 3000 భృతి ఒకటి అన్నారు.చదువు కున్న యువత ఉద్యోగాల కోసం కోచింగ్ సెంటర్లలో వేల రూపాయలు కట్టుకుంటూ తల్లిదండ్రులకు భారం కాలేక తీవ్ర సతమతమవుతున్నారు అన్నారు.అటువంటి యువతకు ప్రభుత్వం ఇచ్చే నిరుద్యోగ భృతి చాలా వరకు ఉపశమనంగా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలలో అన్ని అమలు చేశామని చెబుతున్నారని నిరుద్యోగ భృతి సంగతి ఏంటని ప్రశ్నించారు.ఇప్పటికైన కూటమి ప్రభుత్వం యువతకు భృతి 3000 ఇస్తానన్న హామీ అమలు చేయాలని లేకుంటే నిరుద్యోగుల పక్షాన భవిష్యత్ లో ఆందోళన చేస్తామని హెచ్చరించారు.సమావేశంలో నగర ఉపాధ్యక్షులు పెద్దన్న సహాయ కార్యదర్శి శ్రీకాంత్ పాల్గొన్నారు.

## వైకాపాలో చేరిన టీడీపీ కార్పొరేటర్లు

**తాడేపల్లి, డిసెంబర్ 11:**
మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధినేత వైయస్ జగన్ సమక్షంలో నెల్లూరు సిటీ, రూరల్ టీడీపీ కార్పొరేటర్లు వైఎస్సార్‌సీపీలో చేరారు. మద్దినేని మస్తానమ్మ (నెల్లూరు సిటీ 6వ డివిజన్ కార్పొరేటర్), ఓబుల రవిచంద్ర (నెల్లూరు సిటీ 5వ డివిజన్ కార్పొరేటర్), కాయల సాహితి (నెల్లూరు సిటీ 51వ డివిజన్ కార్పొరేటర్), వేనాటి శ్రీకాంత్ రెడ్డి (నెల్లూరు సిటీ 16వ డివిజన్ కార్పొరేటర్), షేక్ ఫమిదా (నెల్లూరు రూరల్ 34వ డివిజన్ కార్పొరేటర్) పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతుల అగవాట్లు

### సరైన సమాచారం ఇవ్వని డివిజన్, మండల స్థాయి అధికారులు..

**ముద్దనూరు, డిసెంబర్ 11 :**
యూరియా కోసం రైతులు అవస్థలు పడుతున్నారు. డివిజన స్థాయి నుండి మండల స్థాయి వరకు జిల్లా నుండి యూరియా కేటాయింపుల్లో డివిజన స్థాయి నుండి మండల స్థాయి వరకు ఎంత యూరియా మంజూరు అయిందినేది సరైన సమాధానం రైతులకు, మీడియా డివిజన్ మండల స్థాయి వ్యవసాయ అధికారులు తెలపకపోవడం చోచనీయం. వ్యవసాయ, కొందరు వ్యవసాయ అధికారులు ఫర్టిలైజర్స్, ప్రవేట్ ఫర్టిలైజర్ తో అనుసంధానమై రైతులను నిర్వీర్యం చేస్తున్నారని కొందరి రైతుల ఆవేదన. రైతుల అడిగినప్పుడు యూరియా స్టాక్ లేదన్న గ్రోమోర్



యూరియా కోసం గ్రోమోర్ కేంద్రంలో ఉన్న రైతులు.



గోడౌన్లో పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

సిబ్బంది, అక్కడే ఉన్న తెలుగోడు విలేఖరి గమనించిన విషయాలను ఆ సిబ్బందిని అడిగిన తర్వాత అధికారులకు ఫోన్ చేసి వారిని అడిగితే అనంతరం కోర్టులో ఉన్నామంటూ తెలిపి స్టాక్ ను చూపిస్తూ, ఫోటోలు పెట్టిన అధికారుల తప్పిదమా, ఒక ఏరియా మూట 270 రూపాయలు ఉన్నవేరేచోట 400 రూపాయలతో రైతులు కొనుగోలు చేయడం, రైతులను మభ్యపెట్టడంలో ఎవరి పరీక్షణ కరువైంది అది అధికారులకు సంబంధిత ఫర్టిలైజర్స్ దుకాణదారులకి ఎరుక

# కూటమి కుట్ర.. వైసీపీ భగ్నం..

### తంబళ్లపల్లెలో వైసీపీ జయ కేతనం.. ఎంపీపీగా శ్యామల ఏకగ్రీవ ఎన్నిక.. స్థానికసంస్థలలో మాదే రాజ్యం.. ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి..

**తంబళ్లపల్లె, డిసెంబర్ 11 :**
రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఎన్ని కుట్రలు కుతంత్రాలు పన్నినా గ్రామీణప్రాంతాలలో వైసీపీ బలంగా ఉందని తంబళ్లపల్లె ఎంపీపీ సీటు కైవసం చేసుకుని నిరూపించారు. అధికారాన్ని అడ్డుపెట్టుకొని కూటమి ఎన్ని కూయుక్తులు చేసిన స్థానికసంస్థలలో పాచికలు పారవని, కొనసాగుతున్న మండల ఎంపీపీలు, జడ్పీటీసీలు, మున్సిపల్ చైర్మన్ పదవులను అధికారాన్ని అడ్డుపెట్టుకొని లాక్కోవడం కాదని, స్థానిక సంస్థల ఎన్నికలలో మరోసారి వైసీపీ సత్తా చాటుతామని తంబళ్లపల్లె ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి కూటమి ప్రభుత్వానికి హెచ్చరికలు చేశారు. అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లె మండల ఎంపీపీ పదవికి రాజీనామా చేయడంతో ఎన్నిక అనివార్యమైంది. ఎన్నికల పరిశీలకులు జాయింట్



తంబళ్లపల్లె ఎంపీపీ శ్యామలమ్మ, వైసీపీ ఎంపీటీసీలను అభినందిస్తున్న ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి



తంబళ్లపల్లె ఎంపీపీ ఎన్నికైన శ్యామలమ్మ

కలెక్టర్ మేఘస్వరూప్ పర్యవేక్షణలో గురువారం తంబళ్లపల్లి ఎంపీపీ ఎన్నిక జరిగింది. ఎన్నికల అధికారి అమరనాథరెడ్డి, అసిస్టెంట్ ఎన్నికల అధికారి బాపూజీ పట్నాయక్‌లు ఎంపీపీ ఎన్నిక నిర్వహించారు. తంబళ్లపల్లి ఎంపీపీగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కోసువారిపల్లి ఎంపీటీసీ శ్యామలమ్మ ఒకే నామినేషన్ వేశారు. మొత్తం 12 మంది ఎంపీటీసీ సభ్యులు ఉండగా ఒక టీడీపీ ఎంపీటీసీ, 11మంది వైసీపీ ఎంపీటీసీ సభ్యులు ఉన్నారు. 11మందిలో వైసీపీ ఎంపీటీసీ, మాజీ ఎంపీపీ అనసూయమ్మ సమావేశానికి గైర్హాజరు కాగా, మిగిలిన 11మంది ఎంపీటీసీలలో మాజీ ఎంపీపీ గైర్హాజరు కాగా పదిమంది హాజరయ్యారు. వీరిలో ఎంపీటీసీ శ్యామలమ్మను ఎంపీపీగా మిగిలిన తొమ్మిది ఎంపీటీసీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎద్దులవారిపల్లి ఎంపీటీసీ సభ్యురాలు హరిత, కన్నెమడుగు ఎంపీటీసీ సభ్యులు రెడ్డిమహేష్‌లు ఎంపీపీగా శ్యామలమ్మను ప్రతిపాదించగా.. మిగిలిన సభ్యులందరూ ఆమోదం తెలుపడంతో ఎంపీపీగా శ్యామలమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈమేరకు ఎన్నికల అధికారి అమరనాథరెడ్డి ధృవీకరణ పత్రం అందజేసి ప్రకటించారు. ఎంపీపీ ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగనీయకుండా తంబళ్లపల్లె ఎస్ఐ ఉమామహేశ్వర్ రెడ్డి ముందస్తు జాగ్రత్తలలో భాగం పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. అనంతరం ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైన ఎంపీపీ శ్యామలమ్మను, ఐక్యతగా నిలచిన ఎంపీటీసీలను అభినందించారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు స్థానికసంస్థలలో మహిళలకు సగభాగం కేటాయించడంతో రాష్ట్రం సస్యశ్యామలం అయిందని, ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికలలో ప్రజాతీర్పు ఆస్వాదిస్తూ.. వచ్చే స్థానికసంస్థలలో అన్ని సీట్లను కైవసం చేసుకుని జగనన్నకు కానుగా ఇస్తామని ధీమా వ్యక్తం చేసారు.



రంగప్ప సోదరుడు రామాంజినేయులకు జ్ఞాపిక అందిస్తున్న సిపిఐ నేతలు

## న్యాయవాది రేపటి రంగప్ప సేవలకు పురస్కారం

*సీపీఐ శత వార్షికోత్సవ వేడుకల సందర్భంగా*
*రంగప్ప సోదరుడు రామాంజినేయులకు జ్ఞాపిక..*
*రంగప్ప సేవలను స్మరించుకున్న నాయకులు*
*సత్కారం అందుకోవడం గర్వంగా ఉంది..*
*రేపటి రామాంజినేయులు..*

**అనంతపురము రూరల్, డిసెంబర్ 11:**
ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు, న్యాయవాది రేపటి రంగప్ప చేసిన సేవలను గుర్తిస్తూ.. సీపీఐ నాయకత్వం ఆయన కుటుంబ సభ్యులకు జ్ఞాపిక అందజేసింది. అనంతపురం నగరానికి చెందిన రేపటి రంగప్ప విద్యార్థి దశ నుంచే కమ్యూనిస్టు ఉద్యమాల్లో పాల్గొన్నారు. న్యాయవాదిగా ఎంతో మంది పేదలకు ఉచితంగా సేవలందించారు. జీవితంలో చివరి శ్వాస వరకు నీతి, నిజాయతీలను వీడలేదు. ఇవాళ సీపీఐ శత వార్షికోత్సవ వేడుకల్లో రంగప్ప సేవలను ప్రత్యేకంగా స్మరించుకున్నారు. రంగప్ప సేవలకు గాను ఆయన సోదరుడు ఐన్యూస్ బ్యూరో రేపటి రామాంజినేయులుకు ప్రత్యేక జ్ఞాపికను అందజేశారు. సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజా, జాతీయ కార్యదర్శి రామకృష్ణతో పాటు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా రేపటి రామాంజినేయులు జ్ఞాపికను అందుకున్నారు. ఈ సందర్భంగా రామాంజినేయులు మాట్లాడుతూ తన సోదరుడు రంగప్ప మా కుటుంబానికే కాకుండా ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచారన్నారు. ఆయన జ్ఞాపికను నేను అందుకోవడం గర్వంగా ఉందన్నారు. పేదరికం నుంచి వచ్చి.. కమ్యూనిస్టు ఉద్యమాల్లో చురుగ్గా పాల్గొంటూ, న్యాయవాదిగా ఎంతో మంది పేదలకు అండగా నిలిచారన్నారు. ఆయన స్ఫూర్తితోనే మేము నిబద్ధతతో ముందుకెళ్తున్నామని రేపటి రామాంజినేయులు తెలిపారు..




సీపీఐ శత వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న నేతలు

## ఆపరేషన్ గ్రీన్స్ పథకంలో దేశవ్యాప్తంగా పురోగతి

*ఆంధ్ర ప్రదేశ్‌లో 14 ప్రాజెక్టులు..*
*కేంద్ర సహాయ మంత్రి రవ్నీత్ సింగ్..*

**ఢిల్లీ, డిసెంబర్ 11:**
"ప్రధాన్ మంత్రి కిసాన్ సంపద యోజనలో భాగంగా అమలు అవుతున్న ఆపరేషన్ గ్రీన్స్ పథకం కింద గత మూడు సంవత్సరాల్లో దేశవ్యాప్తంగా మొత్తం రూ.573.62 కోట్లు కేటాయించగా, రూ.365.78 కోట్లు విడుదల చేసి వినియోగించారు. ఈ కాలంలోనే దేశవ్యాప్తంగా 35 ప్రాజెక్టులు, ఆంధ్రప్రదేశ్ లో 14 ప్రాజెక్టులు ఆమోదించినట్లు కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ సహాయ మంత్రి రవ్నీత్ సింగ్ వెల్లడించారు.





పోలీసుల ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ప్రారంభించిన దృశ్యం పెట్రోల్ బంక్ ప్రారంభిస్తున్న కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్.

# ఆదోనిలో రక్షక్ ఫ్యూయల్ పెట్రోల్ పంప్ స్టేషన్ ప్రారంభం

**కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ..**
**జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్..**

**ఆదోని, డిసెంబర్ 11:**
ఆదోని రెండవ పట్టణ పోలీసుస్టేషన్ వద్ద ఏర్పాటు చేసిన రక్షక్ ఫ్యూయల్ పెట్రోల్ పంప్ స్టేషన్‌ను కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కర్నూలు రేంజ్ డిఐజి మీడియాతో మాట్లాడుతూ పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన హెచ్‌పిసిఎల్ ఆయిల్ పంప్ స్టేషన్ ద్వారా ప్రజలకు ఎటువంటి కల్తీ లేని, నాణ్యమైన పెట్రోల్‌ను సరఫరా చేసి ప్రజలకు మంచి సేవలు అందించడమే ఈ పెట్రోల్ పంప్ స్టేషన్ ముఖ్య ఉద్దేశమన్నారు. అంతేకాకుండా, ఈ పెట్రోల్ బంక్ ద్వారా వచ్చిన ఆదాయాన్ని పోలీస్ సంక్షేమ నిధికి వినియోగిస్తామన్నారు. పోలీసు శాఖ, హెచ్పిసిఎల్ వారికి 2011 నుండి ఈ రకమైన అనుబంధం ఏర్పడిందన్నారు. మొట్టమొదటగా ఉమ్మడి రాష్ట్రంలో నేటి డిజిపి కార్యాలయం ఉన్న 6 వ పటాళంలో మొదటి సారిగా హెచ్పిసిఎల్ ఆయిల్ కంపెనీ మరియు పోలీసు వేల్ఫేర్ కలిసి మొట్ట మొదట పెట్రోల్ పంప్ స్టేషన్ ఏర్పాటు చేశారన్నారు. కాకినాడ, విజయనగరం, విశాఖపట్నం, పలు చోట్ల పెట్రోల్ పంప్ స్టేషన్లు ఏర్పాటు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో ఎఆర్ అడిషనల్ ఎస్పీ కృష్ణమోహన్, రాయలసీమ హెచ్ పి సిఎల్ రీజియన్ రీజనల్ మేనేజర్ మన్మథరావు, ఆదోని డిఎస్పీ హేమలత, పత్తికొండ డిఎస్పీ వెంకటరామయ్య, ఎమ్మిగనూరు డిఎస్పీ భార్గవి, ఆదోని రెండవ పట్టణ సిఐ రాజశేఖర్ రెడ్డి, ఇతర సిఐలు రామలింగమయ్య, నల్లప్ప , గౌస్ , శ్రీరామ్ , ఆర్ ఎస్సై ప్రదీప్ కుమార్, మరియు ఇతర పోలీసు సిబ్బంది పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





పెట్రోల్‌బంకు వద్ద పూజలు చేస్తున్న కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**పెదవేగి, డిసెంబర్ 11:**
కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొన్న ఘటనలో ఒక యువకుడు మృతిచెందగా మరొక గాయాల పాలయ్యాడు ఈ ఘటన పెదవేగి మండలం వంగూరు జానంపేట మధ్య బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. టూవీలర్ ముందుగా వెళుతున్న వాహనాన్ని ఓవర్టేక్ చేస్తూ ఉండగా ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు చెబుతున్నారు.





## ఇద్దరి జిల్లా బహిష్కరణ

*ఉత్తర్వుల జారీ ..*
*జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి,..*
*జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ..*

**ఆదోని, డిసెంబర్ 11:**
కర్నూలు నాలుగో పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో షరీన్ నగర్‌లో నివాసముండే కిరాయి హంతకుడు వడ్డే రామాంజనేయులు అలియాస్ వడ్డే అంజి, పఠాన్ ఇమ్రాన్ ఖాన్ చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు అలవాటు పడినందున వీరి ఇద్దరిపై కర్నూలు జిల్లా కలెక్టర్ డాక్టర్ సిరి జిల్లా బహిష్కరణ ఉత్తర్వులను జారీ చేశారు. వడ్డే రామాంజినేయులుపై కర్నూలు 4వ టౌన్ పోలీస్ స్టేషన్, జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్‌లలో 17కు పైగా క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. అందులో హత్యలు, దోపిడీలు, ఎస్సీ ఎస్టీ వర్గాల మీద దాడులు, జులుం కేసులు, హత్యాయత్నం కేసులు ఇలా పలు రకాల కేసులు నమోదయ్యాయన్నారు. పఠాన్ ఇమ్రాన్ ఖాన్ సుమారు 19 క్రిమినల్ కేసుల్లో నిందితుడుగా ఉన్నాడన్నారు. పలుమార్లు వీరు ఆయా కేసుల్లో రిమాండ్‌కు వెళ్లినా ఎటువంటి మార్పు రాకపోవడం, అదేవిధంగా 2022 వ సంవత్సరంలో వీరిద్దరూ కూడా పీడీ యాక్ట్ కిందనిర్బంధ ఉత్తర్వుల కింద కడప సెంట్రల్ జైల్లో ఖైదు చేయబడినప్పటికీ వీరి ప్రవర్తనలో మార్పు రాకపోగా, తదుపరి కూడా రకరకాల కేసులలో పాల్గొంటున్నారన్నారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ప్రతిపాదనల మేరకు వారి ఇద్దరి క్రిమినల్ రికార్డు లను నిశితంగా పరిశీలించి జిల్లా బహిష్కరణ ఉత్తర్వులు జారీ చేశామన్నారు.
ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వ్రిక్రాంత్ పాటిల్ మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటినుండి ఎవరైనా రౌడీయిజంతో అరాచక శక్తులుగా మారి , ప్రజలను భయభ్రాంతులకు గురిచేస్తూ, శాంతిభద్రతలకు విఘాతం కలగజేసే విధంగా ప్రవర్తిస్తే అటువంటి వారిపై జిల్లా బహిష్కరణతో పాటు గా పీడి యాక్ట్ నమోదు చేసి జైలుకు తరలించడం జరుగుతుందని, ప్రశాంతంగా, మంచిగా, బుద్ధిగా జీవించాలని కోరారు. ఇటువంటి చెడు నడత కలిగిన వారు. ఇంకా కొంత మందిపై కూడా జిల్లా బహిష్కరణ గురించి పరిశీలన చేస్తున్నామన్నారు.





కాల్వపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేస్తున్న రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి . గ్రామస్తులను విచారిస్తున్న ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

**పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రం,**
**చౌక ధాన్యపు డిపోల తనిఖీ..**
**రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు**
**గంజిమాల దేవి..**

**బెళుగుప్ప, డిసెంబర్ 11:**
పాఠశాలల్లో విద్యార్థులకు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం పథకం ద్వారా అందించే మధ్యాహ్న భోజనం నాణ్యతగా ఉండాలని, ఎంఈఓ లు నాణ్యతను తనిఖీ చేస్తూ అందించాలని రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి పేర్కొన్నారు. గురువారం బెళుగుప్ప మండలం పరిధిలోని కాలువపల్లి గ్రామంలో మొదట ప్రాథమిక, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను రాష్ట్ర ఆహార సలహా కమిటీ సభ్యులు గంజిమల దేవి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడుతూ మీకు సక్రమంగా మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారా అని ఆరా తీశారు. మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఏజెన్సీ నిర్వాహకులకు సూచించారు. అనంతరం ఆమె విద్యార్థులతో పాటు వెంట వచ్చిన అధికారులకు కూడా ఆమె వడ్డిస్తూ, రుచిని చూశారు. మధ్యాహ్న భోజనంలో నాణ్యత లేదని, ఇలా ఉంటే విద్యార్థులు ఎలా తింటారని ఏజెన్సీ వారితోపాటు హెచ్ఎం ఉషారాణి, ఎంఈఓ లపై మండిపడ్డారు. ప్రధానోపాధ్యాయులు, ఎంఈఓ లు మధ్యాహ్న భోజనం నాణ్యత పరిమాణాన్ని పరిశీలించాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులను కూడా విచారించారు. అంగన్వాడీ కేంద్రాలను ఆమె పరిశీలించారు. విద్యార్థుల హాజరు శాతం, ఎంతమంది గర్భిణీలు, బాలింతలకు పౌష్టికాహారాన్ని అందిస్తున్నారని ఆరా తీశారు. అంగన్వాడి కేంద్రంలో నిల్వ ఉన్న కందిపప్పు పాకెట్లను పరిశీలించగా వాటిపై గడువు ముగిసిన తేదీ ఉండడంతో, ఇలాంటివి చిన్నారులకు ఎలా అందిస్తారని మండిపడుతూ అంగన్వాడి టీచర్ కు సూపర్వైజర్ కు మెమో జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. చిన్నారులకు ఆమె అన్నప్రాసన చేశారు.వివిధ రికార్డులను పరిశీలించారు. ప్రజలకు ప్రతినెల నిత్యావసర సరుకులను అందించే చౌక ధాన్యపు డిపోలను కూడా తనిఖీ చేశారు. బియ్యం స్టాక్ 1631 కేజీలు, జొన్నలు 267 కేజీలు, రాగులు 160 కేజీలు లేని కారణం చేత మరియు డీలర్ ఎంఎల్ఎస్ పాయింట్ కు వెళ్లి చెక్ చేయని కారణం చేత 6ఎ కేసు బుక్ చేయడం జరిగింది. అలాగే మరో చౌక ధాన్య డిపోలో 29 పామాయిల్, రాగి 1కేజీ, జొన్నలు 2 కేజీలు, బియ్యం 150 కేజీలు ఎక్కువగా ఉండడంతో ఏమిటని డీలర్ ను ప్రశ్నించగా కొంతమంది కార్డుదారులు వేలిముద్రలు వేసి, సరుకులను తీసుకుని వెళ్లలేదని తెలిపారు. నిత్యవసర సరుకులు తీసుకొని వెళ్లని కార్డుదారులను కూడా ఆమె విచారించారు. ఈ కార్యక్రమంలో డీఎస్ఓ వెంకటేశ్వర్లు, ఐసిడిఎస్ ఇంచార్జ్ పిడి చల్లా లలిత, సమగ్ర శిక్ష జి.ఎస్.డి.ఓ కవిత, తహసిల్దార్ అనిల్ కుమార్, డిప్యూటీ తహసిల్దార్ మధుసూదన్ రావు, డివైఇఓ మల్లారెడ్డి, ఎంఈఓ 2 హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.





కాలువపల్లి గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో గడువు ముగిసిన కంది బేడల ప్యాకెట్‌ను పరిశీలించి, అంగన్వాడి కార్యకర్తపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న రాష్ట్ర ఆహార కమిషన్ సభ్యురాలు గంజిమాల దేవి. అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు ఆహారాన్ని

# పంటల బీమాతో రైతులకు ఎంతో మేలు

**మాజీ ఎంపీటీసీ కంచి రాముడు..**
**సెంట్రల్ ఇన్సూరెన్స్ కంపెనీ డివిజన్**
**కోఆర్డినేటర్ సయ్యద్ నబి రసూల్...**



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపీటీసీ కంచి రాముడు, సెంట్రల్ ఇన్సూరెన్స్ కంపెనీ డివిజనల్ కోఆర్డినేటర్ సయ్యద్ నబి రసూల్

**బెళుగుప్ప , డిసెంబర్ 11:**
రైతులు పంటలు బీమా చేయించడంతో ఎంతో మేలు జరుగుతుందని మాజీ ఎంపీటీసీ కంచిరాముడు, సెంట్రల్ ఇన్సూరెన్స్ కంపెనీ డివిజన్ కోఆర్డినేటర్ సయ్యద్ నబీ రసూల్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన బెళుగుప్ప ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం కార్యాలయంలో సీఈఓ పాండురంగ ఆధ్వర్యంలో రబీ సీజన్ పంటలు పప్పు సెనగ పంటకు పంటల బీమా చేసుకోవడం పై రైతులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కంచి రాముడు, సెంట్రల్ ఇన్సూరెన్స్ కంపెనీ డివిజన్ కోఆర్డినేటర్ సయ్యద్ నబి రసూల్ రైతులతో మాట్లాడుతూ సహకార సంఘంలో అప్పు తీసుకున్న పప్పు సెనగ రైతులు పంట బీమా కింద ఎకరాకి 450 రూపాయలు చెల్లిస్తే, తుఫాను వల్ల గాని, వాతావరణం మార్పుల వల్ల పంట నష్టం వాటిల్లతే పంటల బీమా వస్తుందని జనరల్ ఇన్సూరెన్స్ కంపెనీ వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కంచి రాముడు, సెంట్రల్ ఇన్సూరెన్స్ కంపెనీ డివిజన్ కోఆర్డినేటర్ సహిత నబి రసూల్, సీఈఓ పాండురంగ,రైతులు ఈశ్వర్ తిమ్మప్ప, సంజీవులు, లింగన్న, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు




ఇన్సూరెన్స్ కరపత్రాలను రైతులకు అందించిన అధికారులు

# అభివృద్ధి - సంక్షేమమే డబుల్ ఇంజిన్ సర్కార్ ధ్యేయం

**నాలుగు కొత్త పంచాయతీ భవనాల**
**నిర్మాణానికి భూమిపూజ..**
**మంత్రాలయం టీడీపీ ఇంచార్జ్**
**ఎన్.రాఘవేంద్ర రెడ్డి ..**

**కోసిగి, డిసెంబర్ 11 :**
అభివృద్ధి, సంక్షేమమే డబుల్ ఇంజన్ సర్కార్ ధ్యేయం అని మంత్రాలయం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి అన్నారు. గురువారం నాడు ఆయన కూటమి నాయకులు బిజెపి ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి, జనసేన ఇంచార్జ్ లక్ష్మన్న లతో కలసి కోసిగి, పెద్దకడబూర్ మండలాల్లో పర్యటించి పలు గ్రామాల్లో గ్రామ పంచాయతీ నూతన భవనాల నిర్మాణానికి భూమి పూజలు చేశారు. కోసిగి మండలంలో మూగలదొడ్డి, కొల్మనపేట గ్రామాల్లో గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణం భూమి పూజలు చేశారు ఒక్కో పంచాయతీ భవనానికి 32 లక్షలు రూపాయలు మంజూరు కావడం జరిగింది. ఈ సందర్భంగా రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ అభివృద్ధి - సంక్షేమం మా డబుల్ ఇంజిన్ సర్కార్ ప్రధాన ధ్యేయమని అన్నారు గ్రామాల అభివృద్ధిప్రజల సంక్షేమం రైతుల పురోగతి కోసం సీఎం నారా చంద్రబాబునాయుడు సమయానుకూలంగా పనిచేస్తున్నారని ఆయన అన్నారు. గతంలో కూడా ఎన్డీఏ పాలనలో జరిగిన అభివృద్ధిని గుర్తు చేసుకుంటే, ఆ కాలంలో వచ్చిన పురోగతే మనకు ఇప్పుడు పునాదిగా మారిందన్నారు. ప్రస్తుతం మన ప్రభుత్వం ఆ అభివృద్ధిని మరింత వేగంగా ముందుకు తీసుకెళ్తోందని ఈ పంచాయతీ భవనాలు గ్రామాలకు కొత్త దిశ చూపుతాయన్నారు అభివృద్ధిలో ముందుకు వెళ్లాడం తప్పా వెనుకడుగు ఉండదన్నారు .
రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు నరవ రమాకాంత్ రెడ్డి మాట్లాడుతూ గ్రామస్థుల అవసరం ఏంటో, ఏ సమస్యలు అత్యవసరం అనేది తెలుసుకొని ప్రభుత్వం నిధులు కేటాయించడం అభినందనీయమని ఆయన అన్నారు. బిజెపి ఇంచార్జ్ విష్ణువర్ధన్ రెడ్డి జనసేన ఇంచార్జి లక్ష్మన్న లు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి అంటే భవనాలు కట్టడం మాత్రమే కాదని వాటి ద్వారా ప్రజలకు అందే సేవలు, పారదర్శక వ్యవస్థ, గ్రామాల స్థాయి పెరుగుదల కూడా ముఖ్యమన్నారు. ఈ శంకుస్థాపనలతో కోసిగి మండలం అభివృద్ధిలో కొత్త అధ్యాయం మొదలైందంటూ హర్షం వ్యక్తం చేశారు.మన డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా అమలు అవుతున్నాయని ధీమా వ్యక్తం చేశారు . ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ బాబురావు కోసిగి మండల సీనియర్ నాయకులు ముత్తురెడ్డి మండల అధ్యక్షులు రామిరెడ్డి, బసలదొడ్డి ఈరన్న పెద్దకడబూరు మండల టీడీపీ అధ్యక్షులు బసలదొడ్డి మల్లికార్జున, పెద్దకడబూరు హనుమంత రెడ్డి,జ్ఞానేష్ సొసైటీ చైర్మన్లు ఆంజనేయులు నాడిగేని అయ్యన్న, నరసప్ప, కోసిగి మైనార్టీ నాయకులు గౌస్ బాషా,క్లస్టర్ ఇంచార్జి మురళి, రంగారెడ్డి ,పెద్దకడుబుర్ రామాంజనేయులు, అంజి,మరియు కార్యకర్తలు, గ్రామ పెద్దలు, మహిళలు, యువత భారీగా హాజరయ్యారు .



మూగలదొడ్డిలో కొత్త పంచాయతి భవన నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న నాయకులు

## చిరుతలో రామ్‌చరణ్‌లా రోషన్



మోగ్లీ ప్రీ రిలీజ్ వేడుకల్లో నటుడు రానా కితాబు రోషన్ కనకాలను చూస్తుంటే తనకు 'చిరుత'లో రామ్ చరణ్‌ను చూసినట్లు ఉందని నటుడు రానా అన్నారు. రోషన్ కనకాల హీరోగా సందీప్ రాజ్ దర్శకత్వంలో రూపొందిన చిత్రం 'మోగ్లీ 2025'. సాక్షి సాగర్ మడోల్కర్ కథానాయిక. డిసెంబర్ 13న విడుదల కానుంది. తాజాగా ప్రీరిలీజ్ వేడుకను నిర్వహించారు. ఆ వేడుకకు రానా ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఇదిలావుంటే రానా, విష్ణు విశాల్ ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం 'అరణ్య'. ప్రభు సాల్మన్ దర్శకత్వంలో వచ్చిన ఈ సినిమాలో అడవి, ఏనుగుల రక్షణ కోసం పాటుపడే వ్యక్తిగా రానా నటించారు. తాజాగా రానా ఆ సినిమా షూటింగ్ రోజులను గుర్తుచేసుకున్నారు. షూటింగ్ జరుగుతున్న ప్రదేశంలోకి ఏనుగుల గుంపు వచ్చిందని చెప్పారు. అరణ్య షూటింగ్ కోసం ఆరు నెలలు అడవిలో ఉన్నాం. మేము కొన్ని సన్నివేశాలను ఏనుగులు ఉండే ప్రాంతంలో చేశాం. సాయంత్రం సమయానికి వెళ్లిపోవాలి అన్నారు. అనుకున్న టైమ్‌కు మన షూటింగ్‌లు ఎప్పుడూ ముగించరని అందరికీ తెలిసిందే. దీంతో రాత్రి వరకూ అక్కడే ఉన్నాం. నేను సన్నివేశంలో భాగంగా దూరంగా ఉన్నాను. సడన్‌గా అందరూ గబగబా వెళ్లిపోతున్నారు. ఎందుకు ఇలా పరిగెడుతున్నారు అని చూసేసరికి ఏనుగులు మా వైపునకు వస్తున్నాయి. దీంతో నేను, మరికొంతమంది వాటికి కనిపించకుండా చెట్ల చాటుకు వెళ్లాం. కొంచెం కూడా శబ్దం చేయకుండా అలానే మూడు గంటలు ఉన్నాం. ఆ చిమ్మచీకట్లో అలా మూడు గంటలు ఉండడం ఎప్పటికీ మర్చిపోలేను. అడవి ఎంత భయంకరంగా ఉంటుందో మొదటిసారి అప్పుడే అర్థమైంది అని రానా ఆ రోజులను గుర్తుచేసుకున్నారు. 'నేనే రాజు.. నేనే మంత్రి' తర్వాత రానా నటించిన సినిమా 'అరణ్య'. కొవిడ్ లాక్‌డౌన్ తర్వాత విడుదలైన తొలి పాన్ ఇండియా చిత్రం కూడా ఇదే. ఇందులో రానా ఫారెస్ట్ మేన్‌గా నటించారు. సందేశాత్మక చిత్రంగా ఆకట్టుకుంది.

## అఖండ -2 శివశివ సాంగ్ విడుదల.. నేడు థియేటర్లలో

శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న బోయపాటి

మరికొన్ని గంటల్లో 'అఖండ 2'తో థియేటర్‌లలో సందడి చేసేందుకు బాలకృష్ణ సిద్ధమయ్యారు. బోయపాటి శ్రీను దర్శకత్వంలో రూపొందిన ఈ సినిమా 12న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈనేపథ్యంలో చిత్రబృందం ప్రచారం జోరు పెంచింది. తాజాగా ఇందులోని 'శివ శివ..' అంటూ సాగే ఎమోషనల్ ఆడియో సాంగ్‌ను విడుదల చేసింది. ఈ పాటకు కల్యాణ్ చక్రవర్తి లిరిక్స్ రాయగా.. కనకవ్వ, శ్రుతి రంజనీ ఆలపించారు. ప్రస్తుతం తెలుగు సినీ ప్రేక్షకులంతా ఏ సినిమా కోసం ఉత్కంఠగా ఎదురు చూస్తున్నారో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. 'అఖండ 2: తాండవం' చిత్రం డిసెంబర్ 5న విడుదల కావలసి ఉన్నా పలు కారణాల వలన వాయిదా పడింది. ఇక ఎట్టకేలకి డిసెంబర్ 12న రిలీజ్ కానుంది. బాలకృష్ణ- బోయపాటి శ్రీను కాంబినేషన్‌లో వస్తున్న ఈ సీక్వెల్‌కు అంచనాలు ఆకాశాన్ని అంటుతున్నాయనే చెప్పాలి. విడుదల వాయిదా పడినప్పటికీ సినిమాపై ఉన్న క్రేజ్ మాత్రం రెండింతలు పెరిగింది. తాజాగా తెరుచుకున్న లిమిటెడ్ బుకింగ్స్‌తోనే అఖండ 2 ఏ రేంజ్‌లో ర్యాంపేజ్ చేస్తుందో స్పష్టమైంది. అనకాపల్లి నుంచి అమెరికా వరకు..ఎక్కడ చూసినా బాలయ్య సినిమాకే భారీ డిమాండ్. తెలుగు స్టేట్స్‌లో ఇంకా అన్ని షోలు ఓపెన్ కాకపోయినా, బుక్ మై షోలో లక్షల్లో టికెట్లు అమ్ముడైపోతున్నాయి. ఈ హడావిడి చూస్తుంటే ఆడియెన్స్‌లో ఉన్న మ్యాడ్నెస్ ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతోంది. పూర్తి స్థాయి బుకింగ్స్ ఓపెన్ కాకముందే అఖండ 2 భారీ టికెట్ సేల్ సాధించింది. పూర్తి బుకింగ్స్ ఓపెన్ చేయగానే రికార్డు ఓపెనింగ్స్ పక్కానే అని విశ్లేషకులు చెప్తున్నారు. ఈ భారీ యాక్షన్ డ్రామాలో సంయుక్తా మీనన్ హీరోయిన్ కాగా, హర్షాలీ మల్హోత్రా, ఆది పినిశెట్టి కీలక పాత్రల్లో నటించారు. థమన్ సంగీతం అందించారు. 14 రీల్స్ ప్లస్ నిర్మించిన ఈ చిత్రం బంపర్ హిట్ కొట్టడం ఖాయమే అంటున్నారు. 'అఖండ' లానే ఈ సీక్వెల్ కూడా థియేటర్లలో ఓ తాండవమే సృష్టించబోతోందని అభిమానులు నమ్ముతున్నారు. ఈ సందర్భంగా ఈ సినిమా దర్శకుడు బోయపాటి శ్రీను, సంగీత దర్శకుడు తమన్.. శ్రీశైల మల్లన్నను దర్శించుకున్నారు. సంబంధిత వీడియోను నిర్మాణ సంస్థ సోషల్ మీడియాలో పోస్టు చేసింది.




## 12వ రైల్వే కాలనీ ఇక ఓటీటీలోకి




అల్లరి నరేష్ నటించిన '12ఏ రైల్వే కాలనీ' సినిమా నవంబర్ 21న థియేటర్లలో విడుదలై పెద్దగా ఆడియన్స్‌ను ఆకట్టుకోలేకపోయింది. సూపర్ నేచురల్ థ్రిల్లర్ జానర్‌ను ఎంచుకున్న నరేష్ ఈ సినిమా ద్వారా విభిన్నమైన ప్రయోగం చేశాడు. నాని కసరగడ్డ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటించగా, కథను ప్రముఖ రచయిత, దర్శకుడు పొలిమేర అందించారు. టీజర్, ట్రైలర్ విడుదలైనప్పుడు ప్రేక్షకుల్లో ఆసక్తి పెరిగింది. అల్లరి నరేష్ కామెడీ హీరో ఇమేజ్ నుంచి బయటకు వచ్చి సీరియస్ హారర్ జానర్‌లో అడుగుపెడుతుండటం కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది. అయితే సినిమా రిలీజ్ అయిన తర్వాత మాత్రం మిశ్రమ స్పందన వచ్చింది. కథనం రొటీన్‌గా ఉందని, హారర్ ఎలిమెంట్స్ కూడా పెద్దగా కనెక్ట్ కాలేదని ప్రేక్షకులు పేర్కొన్నారు. దీంతో చిత్రం బాక్సాఫీస్ వద్ద ప్రభావం చూపడంలో విఫలమైంది. బాక్సాఫీస్ కలెక్షన్లు ఆశించిన స్థాయికి చేరకపోవడంతో మేకర్స్ పెద్దగా గ్యాప్ లేకుండా ఈ సినిమాను ఓటిటీలోకి తీసుకువచ్చారు. ప్రముఖ డిజిటల్ ప్లాట్‌ఫారమ్ అమెజాన్ ప్రైమ్ వీడియో ఈ సినిమాకు ఓటిటీ హక్కులు దక్కించుకుంది.

## దురంధర్‌పై హృతిక్ ప్రశంసలు



ఇటీవల విడుదలైన ధురంధర్ ప్రశంసలు అందుకుంటుంది. ఇప్పటికే పలువురు ప్రముఖులు ఈ చిత్రంపై రివ్యూ ఇవ్వగా తాజాగా హృతిక్ రోషన్ దీని గురించి మాట్లాడారు. అయితే, ఆయన వ్యాఖ్యలను కొందరు నెటిజన్లు తప్పుపడుతున్నారు. సినిమా చాలా బాగుందన్న హృతిక్ ఇందులో చూపించిన రాజకీయ అంశాలను తాను అంగీకరించనని అన్నారు. నాకు ఈ చిత్రం చాలా నచ్చింది. ఇంత గొప్ప కథను ప్రేక్షకులకు అందించినందుకు చిత్ర బృందానికి అభినందనలు. హృదయానికి హత్తుకునేలా దీన్ని తీర్చిదిద్దారు. కథను తెరకెక్కించిన విధానం మెప్పించింది. సినిమా అంటే ఇలా ఉండాలి అనిపించింది. ఇందులో చూపించిన రాజకీయపరమైన అంశాలను నేను అంగీకరించలేకపోతున్నా. కానీ, దర్శకులు కొన్ని విషయాలపై బాధ్యతాయుతంగా వ్యవహరించాలి కాబట్టి అలా రూపొందించారని నేను భావిస్తున్నా. నేను ఈ చిత్రాన్ని ఆస్వాదించాను. దీనినుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను‘ అని హృతిక్ అన్నారు. ఇప్పుడీ కామెంట్స్ విమర్శలకు దారితీస్తున్నాయి. ధురంధర్‌లో కేవలం పాకిస్థాన్ ఉగ్రవాదుల క్రూరత్వాన్ని చూపారని, వారి భయంకరమైన దాడులను చూపారని ఆ విషయాలను ఎందుకు అంగీకరించలేకపోతున్నారని నటుడిపై విమర్శలు కురిపిస్తున్నారు. రణ్‌వీర్ సింగ్, మాధవన్, సంజయ్‌దత్, అక్షయ్ ఖన్నా ప్రధాన పాత్రల్లో నటించిన ఈ సినిమా మరోవైపు కలెక్షన్ల వర్షం కురిపిస్తోంది. డిసెంబర్ 5న విడుదలైన ఈ యాక్షన్ థ్రిల్లర్ ఇప్పటివరకూ రూ.180 కోట్లు వసూలు చేసింది. ఈ వారంలో రూ.200 కోట్లు వసూలు చేయవచ్చని అభిమానులు భావిస్తున్నారు..

## నాలుగు పతకాలతో గట్టి సమాధానం



టాలీవుడ్‌లో తల్లి, అత్త, అక్క, వదిన వంటి అనేక పాత్రల్లో నటించి ప్రేక్షకులను అలరించిన ప్రముఖ నటి ప్రగతి మరోసారి తన ప్రతిభతో, పట్టుదలతో అందరినీ ఆశ్చర్యపరుస్తుంది. కరోనా తర్వాత సోషల్ మీడియాలో యాక్టివ్‌గా మారిన ప్రగతి, రీల్స్ ద్వారా, స్టెప్పులతో, పబ్లిక్ అప్పియరెన్స్‌లతో పెద్ద ఎత్తున పాపులారిటీ దక్కించుకుంటుంది. అయితే సోషల్ మీడియా సంచలనంగా మారిన ఈ నటి, తన వ్యక్తిగత జీవితంలో మాత్రం అసలు సిసలైన్గ ÷టైర్‌గా నిలుస్తోంది.కరోనా సమయంలో జిమ్ వర్కౌట్స్‌తో మొదలైన ప్రయాణం, నేడు ఆసియా లెవెల్ పతకాల వరకూ తీసుకెళ్తుందని ఎవరూ ఊహించలేదు. పవర్ లిఫ్టింగ్‌పై ఘనమైన పట్టు సాధించిన ప్రగతి, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో వరుసగా పతకాలు గెలుచుకుంటూ 50 ఏళ్ల వయసులో కూడా యువతకు స్ఫూర్తిగా నిలుస్తోంది. తాజాగా టర్కీలో జరిగిన అవార్డు ఫంక్షన్‌లో పాల్గొన్న ఆమె, నాలుగు పతకాలు సాధించి అందరు తలెత్తుకునేలా చేసింది. ఈ అద్భుత గెలుపుతో సోషల్ మీడియాలో ప్రగతి పేరు మారుమోగుతుండగా, సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు అందరూ వరుసగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు. గతంలో ప్రగతి జిమ్‌లో పెట్టిన ఫోటోలపై కొందరు నెటిజన్లు నెగటివ్ కామెంట్లు చేసిన సంగతి తెలిసిందే. జిమ్ డ్రెస్సింగ్‌పై, వయసుపై, వర్కౌట్‌పై వదిలిన టాక్సిక్ కామెంట్లకు ఆ సమయంలో ప్రగతి మౌనంగా ఉన్నప్పటికీ, తాజాగా త్రీ రోజెస్ సీజన్ 2 ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో పాల్గొన్న ఆమె, ట్రోలర్స్‌కు ఘాటు సమాధానం ఇచ్చింది. కానీ ట్రోలర్స్‌కి నేను సాధించిన ఈ పతకాలే అసలైన సమాధానం.‘అంతేకాక, తన విజయాన్ని ఇండస్ట్రీక్రి చెందిన అందరు మహిళలకు అంకితం చేస్తున్నాను అని తెలిపింది. ఆమె మాటలు ప్రతి ఒక్కరిని ఎంతగానో ఆకట్టుకున్నాయి.

Publisher and Owned by S.BABAJAN, Main Road, Nallamada, ANANTHAPUR, Andhrapradesh-515501. Printed At SUNDAY PRINTING PRESS, SVN Coliny, Gunturu... EDITOR- B.SHANKAR PRASAAD, PRGI No- APTEL/25/A2739 ..Cell No - 99634 96956, 73827 12780.